Regd. No. H-634

4 పేజీలు: 7 నయాపైసలు

ఆంధ్రజనత

Andhra Janatha

సంపాదకుడు కె. యస్. సుబ్రహ్మణ్యం

సంపుటి 4 హైదరాబాద్, గురువారం 17-7-1958 సంచిక 22

వరంగల్‌లో ఇంజనీరింగ్ కళాశాల
ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని హామీ

వరంగల్, జూలై 16

ప్రజల ఆకాంక్షానుసారం, వరంగల్‌లో త్వరలో ఇంజనీరింగ్ కళాశాల త్వరలో ప్రారంభించబడగలదని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పిడకల రంగారెడ్డి నేడిక్కడ ఒక బహిరంగ సభలో హామీ ఇచ్చారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి తగు సిఫార్సులు చేసినదని గూడా ఆయన అన్నారు.

200797

GOVT. OF ANDHRA PRADESH, HYDERABAD.
NEWS PAPER RECORDS
FILE COPY

ఆపరేషన్ కాదు!
నూతన ఔషధ సాధనము! గ్యారంటీ చికిత్స!!
వరిబీజము (బుడ్డ లేక పురుషాంగము, ఎక్కువ, తక్కువ లగుట)
ఆపరేషన్ లేకుండా గ్యారంటీగా బాగు చేయబడును.
—:వివరములకు:—
రేమండ్ కో (రిజిస్టర్డు)
బస్టాండ్ స్టేషన్ వద్ద రామకుండేర్ రోడ్.
గోలిగూడ, హైదరాబాద్-(A.P.)

మధ్య ప్రాచ్యంలో విదేశ జోక్యం అత్యంత ప్రమాదకరం

ప్రపంచ యుద్ధానికే దారి తీయవచ్చునని శ్రీ నెహ్రూ హెచ్చరిక

అలహాబాద్, జూలై 16

ఇరాక్, లెబనాన్‌లలో ఇటీవల జరిగిన పరిణామాలు కేవలం ఆంతరంగిక విషయాలనీ (అంతర్యుద్ధాలని అంటే అనవచ్చు) విదేశ ప్రభుత్వాలు కనుక ఆ వ్యవహారాల్లో జోక్యం చేసుకొన్నట్టయితే తిరిగి మళ్ళీ మరొక ప్రపంచ యుద్ధం సంభవించే ప్రమాదం ఉన్నదని ప్రధాని నెహ్రూ నేడు హెచ్చరించారు.

"ప్రతిష్టంభన నానాటికి పెరిగిపోతున్నది. చివరికి అది దేనికి దారితీస్తుందో ఎవరికీ తెలియటంలేదు" అని అన్నారు శ్రీ నెహ్రూ.

శ్రీ నెహ్రూ నేటి సాయంత్రం ఇక్కడ అలహాబాద్ యూనివర్శిటీ విద్యార్థుల సభలో ప్రసంగించారు. ఆనందభవనంలో ఆయన ఇంకా ఇలా అన్నారు:

"ఇరాక్, లెబనాన్ ప్రజల వ్యవహారాలలో మనం జోక్యం చేసుకోవటం లేనప్పటికీ అక్కడ జరుగుతున్న పరిణామాలు మనల్ని ఎంతో ఆందోళన పరుస్తున్నవి అనికేవలం వారి ఆంతరంగిక విషయాలు- అంతర్యుద్ధాలని అంటే అనుకోవచ్చు- కాని ఈ వ్యవహారాల్లో పైట ప్రభుత్వాలు కనుక జోక్యం చేసుకొన్నట్లయితే మరొక ప్రపంచ యుద్ధం సంభవించే ప్రమాదం ఉన్నది. ప్రతిష్టంభన నానాటికి ఎక్కువైపోయి చివరకి అది ఎక్కడికి దారి తీస్తుందో ఎవరికీ తెలియడంలేదు.

"ఈ పరిణామాలను గూర్చి నేను ఎటువంటి వ్యాఖ్యానం చేద్దామన్నా అది సముచితమైన విషయం కాదు అయితే ఒక విషయం మట్టుకు చెప్పగలను ఇరాక్, లెబనాన్ దేశాల ఆంతరంగిక వ్యవహారాలలో విదేశ ప్రభుత్వాలు కనుక జోక్యం చేసుకొన్నట్లయితే మానవజాతి మొత్తం తుడుచుకుపోయే ప్రమాదం ఉన్నది. ఎందువల్లనంటే ఒక విదేశ ప్రభుత్వం రంగంలో ప్రవేశిస్తే దాని వెంటనే మరొకటి దూకడం తప్పదు

"విదేశ ప్రభుత్వాల జోక్యంలో పెద్ద ఉద్దేశం ఏదీలేక పోవచ్చును".

శ్రీ నెహ్రూ నేటి దినం ఇక్కడ

(మిగతా 4వ పేజీలో)

ఢిల్లీకి నెహ్రూ హుటాహుటి ప్రయాణం

మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్త పరిస్థితి దృష్ట్యా ఉత్తర ప్రదేశ్ పర్యటన రద్దు

న్యూఢిల్లీ, జూలై 16

లెబనాన్‌లో అమెరికా తన సేనలను ప్రవేశపెట్టడంవల్ల మధ్య ప్రాచ్యపరిస్థితి మరింత క్లిష్ట రూపం ధరించటం దృష్ట్యా ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ తమ ఉత్తర ప్రదేశ్ పర్యటన కార్యక్రమాన్ని ఒకరోజుముందుగా ముగించుకొని రేపు ఢిల్లీ తరిగివస్తున్నారు

గత రెండు రోజులుగా అలహాబాదులో ఉన్న శ్రీ నెహ్రూకు మధ్యప్రాచ్యంలో జరుగుతున్న సంఘటనలకు సంబంధించిన వార్తలను ఎప్పటికప్పుడు తెలియజేయటం జరిగినది. మధ్యప్రాచ్యంలో జరుగుతున్న పరిణామాలు

(మిగతా 4వ పేజీలో)

జోర్డాన్ నుంచి ఇరాక్ సేనల నిష్క్రమణ

బీరుట్, జూలై 16

జోర్డాన్‌లో ఉంచబడిన ఇరాక్ సేనలన్నీ (మొత్తం 12 వేల మంది) అక్కడి నుంచి తన్నుకొని ఇరాక్ తిరిగి బాగ్దాద్ రేడియో నేడు ప్రకటించినది

జిన్నీలాల్‌పేట నియోజక వర్గం ఉపఎన్నిక వాయిదా వేయబడినట్టు కమిషనర్ ప్రకటన

సికింద్రాబాద్, జూలై 16

జిన్నీలాల్‌పేట నియోజక వర్గం (నెంబర్ 11) నుంచి సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కు ఈనెల 17వ తేదీన జరుగవలసి ఉన్న ఉపఎన్నికలు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం వాయిదా వేయబడినట్టు సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ నేడు జారీ చేసిన పత్రికా ప్రకటనలో వెలడించారు.

షార్ట్ వేవ్ ట్రాన్స్‌మిటర్‌కు ప్రారంభోత్సవం

రేడియో కార్యక్రమాల లక్ష్యాలను గూర్చి రాష్ట్రపతి ఉద్బోధ

హైదరాబాద్, జూలై 16

రేడియో ప్రసారాలు కేవలం ప్రబోధాత్మకంగా మాత్రమే గాక వినోదోల్లాసాలు కలిగించేవిగా కూడా ఉండాలని రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ నేడిక్కడ అన్నారు.

ఆలిండియా రేడియో హైదరాబాద్ కేంద్రంలో 10 కిలోవాట్ల శక్తిగల కొత్తషార్ట్ వేవ్ ట్రాన్స్‌మిటర్ యంత్రాన్ని ప్రారంభించి వారిచేస్తూ ఆయన పై విధంగా అన్నారు. ఇప్పుడున్న 5 కిలోవాట్ల మీడియం వేవ్ ట్రాన్స్‌మిటర్ యంత్రంతోపాటు ఇక ముందు కొత్త షార్ట్ వేవ్ ట్రాన్స్‌మిటర్ యంత్రం కూడా పనిచేస్తుంది.

భారత దేశంవంటి సువిశాలమైన దేశంలో రేడియో ప్రసార ప్రాముఖ్యాన్ని గూర్చి రాష్ట్రపతి ప్రసంగించారు. ఆలిండియా రేడియో కి రెండు లక్ష్యాలున్నాయని, ఒకటి వెంటనే ఫలించే లక్ష్యమనీ, రెండవది దీర్ఘకాల లక్ష్యమని ఆయన అన్నారు వార్తలు మొదలైన ఉపయోగకరమైన సమాచారాన్ని శ్రోతలకు అందించడం వెంటనే ఫలించే మొదటి లక్ష్యం క్రిందకు వస్తాయి.

శ్రోతలకు వేర్వేరు అభిరుచులు ఉండటంవల్ల వినోద కార్యక్రమాలను ప్రసారం చేసి తద్వారా వారిని విజ్ఞానంతులను చేయటం రెండవ దీర్ఘకాల లక్ష్యం వినోదం. ఉల్లాసం మానవుడి అవసరమే కాదు. కాని ఈ వినోదోల్లాసాలు ఏ రూపంలో లభించాలన్న విషయం పట్టుకు అతి ముఖ్యమైన అంశం. వినోద కార్యక్రమాలు ప్రసారం చేసేవారు అందులో అసభ్యకరమైనవి అసాంఘికమైనవి చేరకుండా జాగ్రత్త పడటం అవసరమే అయినా, కేవలం ప్రబోధాత్మక కార్యక్రమాలే అందించటానికి వినోద ఉల్లాసాలకు అవకాశం లేకుండా చేయటం సమంజసం కాదు ఇక్కడే సంస్కృతి అంటే ఏమిటో, అది నిర్వహించగల పాత్ర ఎట్టిదో తెలుస్తుంది వినోదం విషయంలో ఏది సముచితమో, దేని ఉత్తమమో, ఏది అసముచితమో, ఏది అధమమో చెప్పటం కష్టం. మంచి తెలిసి చెడు, మంచి అనుచితి కానిదేది అనే విషయాన్ని సంస్కృతిని అధారం చేసుకొనే నిర్ణయించవలసి ఉంటుంది.

శ్రోతలలో కొన్ని వర్గాలకు అనవృత్తి కలిగించేలా తక్కువ చేయకుండా ఆలిండియా రేడియో ఈ విషయాలలో శ్రద్ధతో కృషిచేస్తున్నందుకు ఆయన సంతోషించారు. పాటలు మొదలు వృద్ధుల వరకు అందరికీ ఉల్లాసం, వినోదం కలిగించే కార్యక్రమాలేగాక, అఖిల భారత స్థాయిలో, సాహిత్య గోష్ఠి సంగీత నాటక వారోత్సవాలు ఏర్పాటు చేసి ఆలిండియా రేడియో ప్రశంసనీయమైన కృషి చేస్తున్నదని రాష్ట్రపతి అన్నారు



గత కొద్ది సంవత్సరాలుగా ఆంధ్ర ప్రాంతంలో వచ్చిన సైద్ధాంతిక మార్పులను ప్రస్తావించి, ఆలిండియా రేడియో ఈ మార్పులన్నింటికీ అనుగుణ్యంగా వ్యవహరించుకొంటున్నదని అన్నారు. విజయవాడ, హైదరాబాద్ రేడియో కేంద్రాలు ఆంధ్రప్రదేశ్ ప్రజలకే గాక, ఆంధ్ర ప్రదేశ్ సమీప ప్రాంతాల ప్రజలకు కూడా ఉపయోగకరంగా ఉండగలవన్నారు.

కొత్త ట్రాన్స్‌మిటర్ ప్రారంభోత్సవ సందర్భంగా న్యూఢిల్లీలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఒక సందేశం పంపారు. హైకమిషనర్ కార్యాలయాధికారి శ్రీ ఆర్. జి. పెర్సివాల్ ఈ సందేశాన్ని చదివారు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రసంగిస్తూ కొత్త ట్రాన్స్‌మిటర్ స్థాపన ఫలితంగా రాష్ట్రంలో దూర ప్రాంతాల ప్రజలు కూడా కార్యక్రమాల ప్రసారం వినేవిధంగా అవకాశం అభించినదన్నారు. రాయలసీమ ప్రాంతంలో కూడా త్వరలో రేడియో స్టేషన్ స్థాపించ బడగలదన్న ఆశ కూడా ఆయన వెల్లడించారు;

లెబనాన్‌లో అమెరికా దురాక్రమణ ఖండించవలసినదిగా నెహ్రూకు కమ్యూనిస్టు పార్టీ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూలై 16

ఇండియా తంపున లెబనాన్‌లో అమెరికా జరిపిన దురాక్రమణను బహిరంగా ఖండించాలని, అమెరికా తన సేనలను ఉపసంహరించాలని కోరాలని మధ్యప్రాచ్యంలో శాంతి పరిరక్షణకు ప్రపంచ యుద్ధ నివారణకు తగు చర్యలు తీసుకోవటం విషయమై కాబినెట్ రాజ్యాంగంతో వెంటనే సంప్రదింపులు జరపాలని భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూకు నేడు విజ్ఞప్తి చేసినది.

జోర్డాన్‌కు కూడా అమెరికా సైనిక సహాయం

హుస్సేన్ రాజుకు బాగ్దాద్ రాజ్యాధి నేతల సూచన

అంకారా, జూలై 16

జోర్డాన్ స్వాతంత్ర్య రక్షణార్థం సైనిక సహాయం కోసం అమెరికాను అభ్యర్థించ వలసిందిగా జోర్డాన్ రాజు హుస్సేన్‌ను పాకిస్థాన్, ఇరాన్, టర్కీ రాజ్యాధినేతలు కోరినట్టు టర్కీష్ అధ్యక్షుడు భయన్ వర్గాల ద్వారా తెలియవచ్చినది.

లెబనాన్‌లో పోరాటం నిలుపుదల

తిరుగుబాటు నాయకుని ప్రకటన

బీరుట్, జూలై 16

ప్రభుత్వ సేనలతో యుద్ధం విరమించవలసినదిగా తన దళాలకు ఉత్తర్వులు జారీ చేసినట్టు లెబనాన్ తిరుగుబాటు నాయకుడు సాయెబ్ సలామ్ నేడు ప్రకటించాడు.

అమెరికన్ పౌరాదళాలు ఇక్కడ అడుగు పెట్టిన పన్నెండు గంటలలో సలామ్ ఈ ప్రకటన చేశాడు. తొమ్మిది దళాలు తర్వాత బీరుట్‌లో ఈ రాత్రి ఒక్కటుపాకీ కూడా ప్రేల్చబడలేదు.

(దీనికి సంబంధించి రాయిటర్ వార్తా సంస్థ పంపిన వార్తలను లెబనాన్ అధికారులు తీవ్రంగా సెన్సార్ చేశారు.)

సలామ్ అవలంబించిన ఈ వైఖరి విదేశ సేనల సహాయంతో ప్రభుత్వం అధ్యక్షుడు చామౌన్ అనుసరించిన విధానాలకు పెద్ద విజయంగా పరిశీలకవర్గాలవారు తెలుపుతున్నారు.

రాజకీయంగా ఒక పరిష్కారాన్ని కుదుర్చుకొని తద్వారా అమెరికన్ సేనల జోక్యానికి అవకాశం ఇస్తున్న తక్షణ కారణాలను తొలగించటానికి ప్రతిపక్షీయులు ఇప్పుడు అంగీకరించవచ్చునన్న విషయాన్ని అవిసూచిస్తున్నదని కూడా వారు అన్నారు.

అమెరికా చర్యపై ప్రవదా విమర్శ

మాస్కో, జూలై 16

లెబనాన్‌లో అమెరికా సైనిక జోక్యం కల్పించుకొనటం ప్రత్యక్షంగా యుద్ధానికి పూనుకొనటమేనని సోవియట్ వార్తా పత్రిక ప్రవదా ఈ రోజున వ్రాసినది.

అమెరికా జోక్యానికి తీవ్ర నిరసన

లెబనాన్ పార్లమెంట్‌ను సమావేశపర్చటానికి కొందరు సభ్యుల యత్నం

బీరుట్, జూలై 16

అమెరికన్ సేనల ప్రవేశాన్ని గూర్చి చర్చించటానికిగాను లెబనాన్ పార్లమెంటును వెంటనే సమావేశమయేటట్టు చెయ్యటానికి కొందరు సభ్యులు ప్రయత్నిస్తున్నట్టు పార్లమెంటరీ వర్గాల వారు నేడు ఇక్కడ అన్నారు డెప్యూటీ సభ స్పీకర్ ఆడెల్ ఒస్మాన్ నేడు అమెరికా జోక్యాన్ని ఖండిస్తూ ఐక్యరాజ్య సమితి కార్యదర్శి హామర్ షెల్డ్‌కు, అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌కు కేబుల్ వార్తలు పంపినట్టు తెలుస్తున్నది.

టర్కీ సైన్యంలో సెలవులన్నీ రద్దు

ఇస్తాన్‌బుల్, జూలై 16

టర్కీ సైన్యంలో సెలవులన్నీ నేడు రద్దుచేయబడినవి. సెలవు మీద ఉన్న అధికారులంతా వెంటనే వెనక్కి రప్పించ బడ్డారు, ఇది ఇలా ఉండగా టర్కీ విమానశ్రయం అడానాలో అమెరికన్ జెట్ విమానాలు అనేకం దిగినట్టు కొన్ని వార్తలు తెలుపుతున్నవి.

అమెరికా చర్యపై విమర్శ

బెల్గ్రేడ్, జూలై 15

లెబనాన్‌లో అమెరికా సైనిక జోక్యం కలుగజేసుకొనటం "నబలైన చర్య కాదని", దానివల్ల అంతర్జాతీయ యుద్ధం వచ్చే ప్రమాదం కలదని యుగోస్లావియా ప్రభుత్వం ఈ రోజు శాంతి ప్రకటించినది.

అమెరికా చర్య ప్రపంచ శాంతికే ముప్పు

సేనలను ఉపసంహరించు కొనకపోతే, తగిన చర్యలు తీసుకోవలసి వస్తుందని రష్యా హెచ్చరిక

లండన్, జూలై 16

లెబనాన్‌లో అమెరికన్ సేనల ప్రవేశంపై నేడొక ప్రకటనచేస్తూ, మధ్యప్రాచ్యంలో ప్రస్తుతం ఏర్పడిన పరిస్థితిని ప్రపంచ శాంతికి ప్రమాదహేతువని సోవియట్ ప్రభుత్వం హెచ్చరించినది.

మాస్కో రేడియో ద్వారా ప్రసారంచేయబడిన ఈ ప్రకటనలో లెబనాన్ నుంచి అమెరికా వెంటనే తన సేనలను ఉపసంహరించు కోవాలని రష్యా పేర్కొన్నది

మధ్య ప్రాచ్యంలో పరిస్థితులు విషమిస్తూ ఉంటే తాము చేతులు ముడుచుకొని కూర్చోవలసిరాదని రష్యా తీవ్రంగా హెచ్చరించినది. శాంతి భద్రతలను కాపాడటానికాను అవసరమైన చర్యలను తీసుకోవలసి వస్తుందని కూడా రష్యా హెచ్చరించినది.

అమెరికన్ సేనలు ఉపసంహరించ బడాలి

జపాన్ విదేశాంగ మంత్రి ప్రకటన

టోక్యో, జూలై 16

లెబనాన్ వ్యవహారాలలో అమెరికా జోక్యం చేసుకోవటం పట్ల జపాన్ విదేశాంగ మంత్రి అవిభరో వ్యూకి యామా నేడు ఆందోళన వెల్లడించి సమస్య శాంతియుతంగా పరిష్కారం కావటానికి అది అవరోధం కావచ్చునని ఆయన అన్నాడు. లెబనాన్ నుంచి అమెరికన్ దళాలు వెంటనే ఉపసంహరించబడాలని కూడా ఆయన అన్నాడు.

ఇరాక్ రిపబ్లిక్ రష్యా పరిగణన

లండన్, జూలై 16

ఇరాక్ నూతన రిపబ్లిక్‌ను రష్యా గుర్తించినట్టు మాస్కో రేడియో నేడు ప్రకటించినది.

నూతన ఇరాక్ ప్రధాని అబ్దుల్ కరీమ్ కాశీమ్‌ను సోవియట్ ప్రధాని కృశ్చేవ్ ఒక తంతి వార్త ద్వారా ఈ విషయాన్ని తెలియజేశాడని మాస్కో రేడియో వెల్లడించినది. తంతి వార్తలోని వివరాలు మట్టుకు తెలియవు.

బాగ్దాద్‌లోని బ్రిటిష్ రాయబారిపై హత్యా యత్నం

సెల్విన్ లాయిడ్ వెల్లడి

లండన్, జూలై 16

ఇరాక్‌లో విప్లవ సందర్భంలో బాగ్దాద్‌లోని బ్రిటిష్ రాయబార కార్యాలయంలో ఒక మూక చొరబడినదని, ఆ మూకలో ఒకడు బ్రిటిష్ రాయబారి సర్ మైకేల్ రైట్ పై దగ్గర నుంచి తుపాకి పేల్చారని బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్ నేడిక్కడ వెల్లడించారు.

న్యూయార్కు పత్తి

న్యూయార్కు, జూలై 16

ఆరంభ ధర	36.84
ముగింపు ధర	36.76

డాకాలో పౌరులపై పోలీసు నిఘా

ఢాకా, జూలై 16

ఢాకాలోని భారత పురుషైన ముఖ్యంగా భారత రాయబార కార్యాలయానికి చెందిన ఉద్యోగులపైన ఇటీవల పోలీసు నిఘా ఎక్కువైనది.

భారత డిప్యూటీ హైకమిషనర్ శ్రీ సాధులు పాకిస్తాన్ పత్రికాధిపతులకు ఫిర్యాదులు పంపినప్పటికీ పరిస్థితులను అదుపులో పెట్టడానికి ఎట్టి చర్యలు గైకొనబడలేదు.

భూసంస్కరణల ద్వారా లక్ష ఎకరాల పంపకం

బిల్లు లక్ష్యాలపై శ్రీ కళా వివరణ

హైదరాబాద్, జూలై 16

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తలపెట్టిన భూ సంస్కరణల బిల్లు శాసనరూపం ధరించి పూర్తిగా అమలులోనికి వచ్చినపుడు భూమి లేని వారికి పంచిపెట్టడానికి రాష్ట్రం మొత్తం మీద కనీసం లక్ష ఎకరాల భూమి ప్రభుత్వానికి లభించగలదని రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు ప్రకటించారు.

అయితే, ఈ బిల్లు ద్వారా భూమి లేని వారందరికీ భూమి లభించగలదని లేదా భూమి తృప్తిగా పూర్తిగా తీర్చగలమని చెప్పజాలమని శ్రీ వెంకటరావుగారు బిల్లును ప్రకటించిన సందర్భంగా జరిపిన పత్రికా విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

ప్రస్తుతం దేశంలోని జనాభా సంఖ్యను దృష్టిలో పెట్టుకొని ఆలోచిస్తే, భూమి అంతటినీ స్వాధీనంచేసుకొన్నా ప్రజల భూతృష్ణ అణచటం సాధ్యం కాదని కూడా శ్రీ కళా అన్నారు

ప్రభుత్వ అంచనా ప్రకారం, బిల్లు శాసనరూపం ధరించి, అమలులోనికి వచ్చినపుడు భూమి లేని వారికి పంచటానికి కనీసం లక్ష ఎకరాలు మిగులు భూమైనాలభించ గలదని ఆయన అన్నారు: మిగులు భూమిని స్వాధీనం చేసుకొని తిరిగి పంచిపెట్టటానికే ఈ చర్య ఉద్దేశించబడినట్లయితే ఫలితం అంత ప్రోత్సాహ జనకంగా ఉండదు అందువల్ల మిగులు భూమిని తిరిగి పంచిపెట్టడం మాత్రమేగాక, గ్రామీణ రంగంలో అవాయాల కారణంగా ఇటీవల శాంపిల్ సర్వే జరిపిన ఆలిండియా స్టాటిస్టికల్ ఇన్స్టిట్యూట్ అభిప్రాయాన్ని ఆయన ఉదహరించారు: ప్రతి ఇంటికీ కనీసం రెండెకరాలైనా భూమి ఉండాలని నిశ్చయించబడితే, రెండకరాలకు తక్కువ ఉన్న వారికీ, అసలు భూమిలేనివారికీ పంచ

(మిగతా 4 వ పేజీలో)

బీరుట్‌లో మరికొన్ని అమెరికన్ దళాల ప్రవేశం

బ్రిటిష్, ఫ్రెంచి యుద్ధ నౌకలు కూడా చేరుతున్నట్టు వార్తలు

లండన్, జూలై 16

లెబనాన్‌లో ఒక వైపు అమెరికన్ దళాలు అంతకంతకు ఎక్కువ దిగుతుంటే మరొక వైపు బ్రిటిష్, ఫ్రెంచి యుద్ధ నౌకలు నేడు మధ్యధరా ప్రాంతానికి కదలటం ప్రారంభించినవి.

ఉదయం అయేసరికి అమెరికా తరలించినది. అయితే ఇది ఎంతవరకు నిజమైనదీ ధృవీకరణ లేదు.

దిగుతున్న 5000ల మంది నౌకాదళ సైనికుల్లోను 3,600 మంది లెబనాన్ సరిహద్దుమీద అడుగు పెట్టారు.

అవసరం అయితే సేనలు ఎక్కువ చేయబడతాయని ఐసెన్‌హోవర్ నిన్న రాత్రి చేసిన ప్రకటనలో అన్నాడు.

ఇరాక్‌లో పాశ్చాత్య అనుకూల ప్రభుత్వం కూలిపోయి ఇప్పటికి 48 గంటలు గడిచాయి. అయితే ప్రస్తుత పరిస్థితి అక్కడ ఏ విధంగా ఉన్నదీ ప్రత్యక్షమైన వార్తలేమీ లేవు.

రాజభక్తులైన ఇరాక్ సైనికదళం ఒకటి బాగ్దాద్ నగరానికి వైపుదేరినదని, వేడే అది రాజధాని తిరుగుబాటుదారులను అణచి రేడియో ఒక వార్తను వెల్లడించినది. అయితే ఇది ఎంతవరకు నిజమైనదీ ధృవీకరణ లేదు.

సన్నాహాల వివరాలు

నౌకా, వైమానిక, సైనికదళాల తరలింపుకు సంబంధించిన నేటి వివరాలు ఈ విధంగా ఉన్నవి:

బ్రిటిష్ కూయిజర్ కరబర్లాండ్ ఇటలీలోని తెనోవా హార్బర్ నుంచి కదలి దక్షిణ దిక్కుగా వైద్దేశినది. మరొక బ్రిటిష్ విమాన వాహక నౌక తగెల్ (41 వేలటన్నులు) మాల్టా నుంచి నేటి ఉదయం వైద్దేశినది.

(మిగతా 4వ పేజీలో)

విళంబి నామ సంవత్సరం
గురువారం, జూలై 17, 1958
శ్రావణ శుద్ధ పాడ్యమి
పాడ్యమి రా॥ 11-6
పునర్వసు ఉ॥ 5-48
పుష్యమి తె॥5-36 వర్జ్యం మ॥1-36 తె॥

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబర్లు	
సంపాదక వర్గం	4808
మేనేజ్‌మెంట్	4950

గురువారం, జూలై 17, 1958

ఇరాక్‌లో విప్లవం-2

పులిని చూచి నక్క వాత పెట్టుకున్న దన్నట్టు, ఈజిప్ట్, సిరియా కలిసి ఏర్పాటు చేసుకొన్న ఐక్య అరబ్ రిపబ్లిక్‌కు పోటీగా ఇరాక్, జోర్డాన్ మసి పూసిన మారేడు కాయ వంటి ఒక యూనియన్‌ను ఏర్పాటు చేసుకొన్నవి. పశ్చిమ ఆసియాలో కల్నల్ నాసర్ ప్రాబల్యాన్ని అరికట్టడానికి పశ్చిమ రాజ్యాలు పన్నిన ఎత్తుగడలలో ఇరాక్, జోర్డాన్‌ల యూనియన్ మరొకటని విషయజ్ఞులు గ్రహించక తోలేదు. ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ఒకానొక సందర్భంలో పేర్కొన్నట్లు, ఈజిప్టు, సిరియాల ఏకీకరణ ప్రజల హర్షామోదాలను చూరగొనగా, ఇరాక్, జోర్డాన్‌ల సమాఖ్య విదేశ ప్రోద్బలంతో జరిగి, రాజు, రాజు ఏర్పాటు చేసుకొన్నదే కాని, ప్రజల్లో దానిపట్ల ఎట్టి ఉత్సాహం లేదు. పైగా ఇది కేవలం ప్రజల కళ్ళల్లో దుమ్ము కొట్టడానికి ఉద్దేశించబడిన కృత్రిమ సమాఖ్య అన్న భావం సర్వత్రా ప్రబలినది. దీనికి ప్రత్యక్ష నిదర్శనం మొన్న ఇరాక్‌లో జరిగిన తిరుగుబాటు. ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా, ప్రజలు ఎవరైతే తమ శత్రువులుగా భావిస్తున్నారో వారికి సహాయం చేసే నిమిత్తం విదేశ ప్రభుత్వం బంటులుగా వ్యవహరిస్తున్న ఇద్దరు రాజులు ఏర్పాటు చేసుకొన్న యూనియన్ పతనం కాక తప్పదని వేరే చెప్పాలా? ఈ సందర్భంలో గమనించ దగిన మరొక విషయం ఏమిటంటే ఇరాక్‌లోనే గాక జోర్డాన్‌లో కూడా సైనికాధికారులు ఒకేసారి తిరుగుబాటును లేవదీసారు. ఇరాక్‌లో సైనికాధికారులు విజయాన్ని సాధించి, ఇరాక్‌ను స్వతంత్ర రిపబ్లిక్‌గా ప్రకటించగా, జోర్డాన్‌లో సైనిక తిరుగుబాటు అణచివేయ బడినది. ఏమైతేనేమి, ఫైసల్, హుస్సేన్ రాజులు ఏర్పాటు చేసుకొన్న సమాఖ్య మాత్రం ధ్వంసమై పోయినది.

ఇరాక్‌లో హఠాత్తుగా విప్లవం చెలరేగి, నాసర్ అభిమానులు ప్రభుత్వాన్ని వశపరుచు కున్నందుకు అరబ్ ప్రజలు హర్షించగా, పశ్చిమ రాజ్యాల వారు, వారి అండదండలతో అధికారాన్ని చలాయిస్తున్న రాజులు, రాజకీయ వాదులు హతాశులైనారు. ఇరాక్ తిరుగుబాటు ఒక వైపున ఇరాక్, జోర్డాన్‌ల సమాఖ్యను ధ్వంసం చేయటమే కాకుండా మరొక వైపున బాగ్దాద్ కూటమి కూలిపోయే పరిస్థితిని తెచ్చిపెట్టినందువల్ల, వాషింగ్‌టన్‌లో సంభ్రమాశ్చర్యాలు, లండన్‌లో భయాందోళనలు, కరాచీలో ఆవేదన, అంకారాలో హృదయాఘాతం చెలరేగటం సహజమే. నిజం ఆలోచిస్తే, ఇరాక్ వంటి ఒక చిన్న దేశంలో ఒక ప్రభుత్వం కూలిపోయి మరొక ప్రభుత్వం ఏర్పడటం అన్నది కేవలం అచ్చటి ప్రజలకు సంబంధించిన విషయం. ఒక ప్రాంతంలో ఒక ప్రభుత్వానికిమారుగా మరొక ప్రభుత్వం ఏర్పడినందుకు ఇతర దేశాలలో గగ్గోలు పుట్టవలసిన అవసరం లేదు. కాని ఇరాక్ తిరుగుబాటు మూలంగా పశ్చిమ ఆసియాలో జాతీయ శక్తులకు మరింత ప్రోత్సాహం లభించి, అవి మరింతగా విజృంభిస్తాయని, మధ్యప్రాచ్యంలో తమకు ప్రతిఘటన ఉధృతం కాగలదని, ఇక తమ ఆటలు సాగవని పశ్చిమ రాజ్యాల భయం. ఈ విధమైన పరిణామాలు సంభవించకుండా చేయటానికే అమెరికా లెబనాన్‌లో తన నౌకా దళాలను ప్రవేశ పెట్టినది. బ్రిటన్ జోర్డాన్‌కు సైన్యాలు పంపినట్టు కూడా వార్తలు వచ్చినవి.

లెబనాన్‌లో విదేశ జోక్యం అంతగా లేదని సమితి కార్యదర్శి శ్రీ హేమర్‌షెల్డ్, సమితి పరిశీలక బృందం స్పష్టంగా పేర్కొని ఉండగా భద్రతా మండలి ఆమోదాన్నైనా పొందకుండా, అమెరికా లెబనాన్‌లో తన సైన్యాలను ప్రవేశ పెట్టడం అన్యాయమని, ఈ చర్య కేవలం దురాక్రమణ తప్పించి వేరొకటి కాదని నిష్పాక్షిక పరిశీలకులు భావించక మానరు. పైగా, సైనిక బల ప్రదర్శనం ద్వారా జాతీయ శక్తులన్ను అణచి వేయగలమని భావించటం మూర్ఖత్వం కాదా? పశ్చిమ రాజ్యాలు సైనిక బలంతో పశ్చిమ ఆసియాలో స్వతంత్ర రాజ్యాలను అణచివేస్తూ ఉంటే, రష్యా చూస్తూ ఊరుకుంటుందా అన్నది మరొక ప్రశ్న. సూయజ్ యుద్ధ సమయంలో రాకెట్లతో రంగంలో ప్రవేశిస్తానని రష్యా బెదిరించిన విషయం ఎల్లరకు విదితమే. రష్యా కూడా రంగంలో ప్రవేశిస్తే, ఈ పోరు ఇంతటితో ఆగదని, ప్రపంచ యుద్ధానికి కూడా అది దారితీయ వచ్చునని భయపడవలసిన పరిస్థితి ఏర్పడ గలదు.

బాగ్దాద్‌లో ఇద్దరు అమెరికన్‌ల హత్య

వాషింగ్‌టన్, జూలై 15

బాగ్దాద్‌లో నిన్న ఒక గుంపు కొందరు యురోపియన్ ప్రజలైన దాడి జరిపినదని, అందులో ఇద్దరు అమెరికన్ పౌరులు ప్రాణాలు కోల్పోయారని అమెరికన్ విదేశాంగ శాఖ నేడు ప్రకటించినది.

ఒక పత్రికా గోష్ఠిలో ఈవిషయాన్ని వెల్లడించిన విదేశాంగ శాఖ ప్రతినిధి ఈ వార్త ఇంకా ధృవపడలేదని అన్నారు

భారత ప్రభుత్వానికి వార్త చేరవేత

న్యూఢిల్లీ, జూలై 15

న్యూఢిల్లీలోని అమెరికన్ రాయబారి శ్రీ ఎల్స్ వర్త్‌బంకర్ నేడు విదేశాంగ శాఖ సెక్రటరీ జనరల్ శ్రీ ఎన్. ఆర్. పిళ్ళను కలుసుకొని, లెబనాన్‌లో అమెరికన్ సైన్యాలు ప్రవేశించిన వన్న వార్తను ఆయనకు అందజేసినట్టు తెలుస్తున్నది.

లెబనాన్‌లోని అమెరికన్ కుటుంబాలను రక్షించటానికి మాత్రమే అమెరికా తన సైన్యాలను పంపినదని. యుద్ధం చేయటానికి కాదని అమెరికన్ రాయబారి స్పష్టం చేసారట.

సాలీనా 5400 ఆదాయంవచ్చే భూమి గరిష్ఠ

ఇరాక్ పరిస్థితిపై నెహ్రూకు టిటో టెలిగ్రామ్

బెల్గ్రేడ్, జూలై 15

మధ్యప్రాచ్యంలో కొత్తగా ఉద్భవించిన పరిస్థితిని గురించి యుగోస్లావియా అధ్యక్షుడు టిటో ప్రధాని నెహ్రూకు ఒక టెలిగ్రామ్ పంపారు.

ఈ విషయాన్ని యుగోస్లావియా అధికార సంస్థ టాంజుగ్ వెల్లడించినది. అయితే ఆ టెలిగ్రామ్ వివరాలను మాత్రం తెలుపలేదు.

ఫ్రెంచి యుద్ధనౌకలకు ఆదేశాలు

పారిస్, జూలై 15

లెబనాన్‌లోని ఫ్రెంచి పౌరులకు, ఫ్రెంచి ఆస్తికి ముప్పువచ్చే పరిస్థితి ఏర్పడినపక్షంలో రంగంలో దూకటానికి సిద్ధంగా ఉండవలసిందిగా లెబనాన్ సమీపంగా ఉన్న ఫ్రెంచి యుద్ధనౌకలకు ఆదేశాలు పంపబడినవని ఫ్రెంచి విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడు తెలియచేశారు.

అంతకుముందు ప్రధాన మంత్రి జనరల్ డిగాల్ అధ్యక్షతన ఫ్రెంచి మంత్రివర్గం సమావేశమై, ఇరాక్ తిరుగుబాటువల్ల ఏర్పడిన పరిస్థితిపై చర్చలు జరిపినది.

లెబనాన్ స్వాతంత్ర్యాన్ని ఫ్రెంచి ప్రభుత్వం గుర్తిస్తుందని, లెబనాన్‌లోని ఫ్రెంచి పౌరులకు, ఆస్తికి ముప్పు సంభవించే పరిస్థితి ఏర్పడినపక్షంలో వారిని రక్షించటానికి యుద్ధనౌకలను సిద్ధంగా ఉంచాలని మంత్రివర్గం తీర్మానించినది.

ఇరాక్ రిపబ్లిక్: యెమన్ పరిగణన

కైరో, జూలై 15

ఇరాక్ రిపబ్లిక్‌ను యెమన్ గుర్తించినట్లు నేడు అధికారికంగా ప్రకటించబడింది, ఈజిప్టు, సిరియాల అరబ్ రిపబ్లిక్‌తో యెమన్‌కు సంబంధమున్న విషయం పాఠకులకు విదితమే.

అరబ్ సమాఖ్య నుంచి ఇరాక్ నిష్క్రమణ

నూత్న ప్రధాని ప్రకటన

లండన్, జూలై 15

జోర్డాన్‌తో ఏర్పరచుకున్న సమాఖ్య నుంచి ఇరాక్ రిపబ్లిక్ వైదొలగినట్టు బాగ్దాద్ రేడియో ప్రకటించినది.

ఇరాక్ రిపబ్లిక్ నూత్న ప్రధాని బ్రిగేడియర్ జనరల్ అబ్దుల్ కరీమ్ కాస్సెమ్ జోర్డాన్, ఇరాక్‌ల సమాఖ్యకు సంబంధించిన ఒడంబడిక ఇక ఎంతమాత్రం చెల్లదని ప్రకటించినట్టు బాగ్దాద్ రేడియో తన ప్రకటనలో పేర్కొన్నది.

సమాఖ్యకు సంబంధించిన ఒడంబడికలో తేయబడిన సైనిక, ఆర్థిక ఒప్పందాలకు ఇరాక్ కట్టుబడి ఉండదని కూడా ప్రధాన మంత్రి ప్రకటించారు.

సిరియాలో రక్షణ సన్నాహాలు

డమాస్కస్, జూలై 15

ఎట్టి అత్యవరసర పరిస్థితులైనా ఎదుర్కొనటానికి సంసిద్ధంగా ఉండవలసినదిగా సిరియా రక్షణ దళాలు ఆదేశించబడినట్టు డమాస్కస్ రేడియో నేడు ప్రకటించినది.

సిరియాలో విదేశ జోక్యం సంభవమన్న వార్తలవల్ల ఉద్రిక్త పరిస్థితి ఏర్పడిన కారణంగా ఈ చర్యగైకొనబడినదని డమాస్కస్ రేడియో వివరించినది.

ప్రమాణంగా నిర్ణయం

రాష్ట్ర ప్రభుత్వ భూసంస్కరణల బిల్లు ప్రకటన

కుటుంబ కమతానికి మించి కౌలుభూమి కొనటానికి తెలంగాణా కౌలుదార్లకు అవకాశం

హైదరాబాదు, జూలై 16

రాష్ట్రంలో వ్యవసాయ భూములకు గరిష్ఠ పరిమితిని నిర్ణయిస్తున్న 1958 సంవత్సరపు ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ భూముల గరిష్ఠ పరిమితి బిల్లును ప్రభుత్వం నేడు ప్రచురించినది.

ఈ బిల్లులోని ముఖ్య అంశాలు ఈ దిగువ వివరింప బడినవి:

వర్తింపు:

గరిష్ఠ పరిమితి ఇప్పుడున్న కమతాలకే కాక భవిష్యత్తులో స్వాధీన పరచుకోబడే వ్యవసాయ భూములకు కూడా వర్తింప జేయటానికి సంకల్పించబడింది. వ్యవసాయానికి లేక తోట పనులకు ఉపయోగింప బడుతున్న భూములు, లేదా ఉపయోగించటానికి వీలుగా ఉన్న భూములన్నీ వ్యవసాయ భూములుగా పరిగణింపబడతాయి కాని పూర్తిగా వ్యవసాయేతరపనులకు ఉపయోగింపబడే భూములు మాత్రం వ్యవసాయ భూముల క్రిందకు రావు.

గరిష్ఠ పరిమితి ఎట్టి వివక్షణా లేకుండా అందరు వ్యక్తులకు, హిందూ సమిష్టి కుటుంబాలకు, కంపెనీలకు, ఫర్మ్‌లకు, సొసైటీలకు, సంఘాలకు వర్తిస్తుంది. కాని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు, మత ధర్మ విద్యాసంస్థలకు, ప్రభుత్వంచేత పరిగణన పొందిన సహకార వ్యవసాయ సంఘాలకు వర్తించదు.

వ్యక్తిగత కమతాన్ని నిర్ణయించేటప్పుడు ఒక వ్యక్తి అధీనంలో ఉన్న భూములన్నిటిని-ఆ భూములు ఆయన స్వంతమే కాని, లేదా వాటిలో ఆయనకు భాగమే ఉండని, తనపా పెట్టుకున్నందువల్ల వ్యవసాయం పొందుతున్న వేకాని, [illegible] వివక్షలకు తీసుకొన్నకాని, లేదా [illegible] విభజనగా ఆయన [illegible] వచ్చినవేకాని-కలిపి గరిష్ఠ పరిమితి నిర్ణయించబడుతుంది. ఒకవేళ ఎవరైనా ఒక వ్యక్తి హిందూ సమిష్టి కుటుంబంలో సభ్యుడుగా ఉంటూ వేరే వ్యక్తిగతంగా భూములు కలిగి ఉంటే గరిష్ఠ పరిమితిని నిర్ణయించడానికి సమిష్టి కుటుంబ విభజన జరిగినపక్షంలో ఆయనకు వచ్చే వాటాను, వ్యక్తిగతంగా ఆయన అధీనంలో ఉన్న భూమిని, కలిపి లెక్కచేయబడుతుంది.

ప్రస్తుత కమతాలకు గరిష్ఠ పరిమితి

ప్రస్తుత కమతాలకు సాలీనా 5,400 రూపాయలనికరాదాయంతేగలభూవసతి గరిష్ఠ పరిమితి, నికరాదాయం అనేది గత పదిసంవత్సరాల సగటుధరదృష్ట్యా అంచనా వేయబడిన అమాంబాపతు ఆదాయంలో సగం ఉన్నట్టుగాభావించబడుతుంది.

సమిష్టి కుటుంబ విభజన జరిగిన పక్షంలో ఆ కుటుంబం ఆస్తిలో వాటాపొందేవారు ఐదుగురుకంటె ఎక్కువ సభ్యులుకల హిందూ సమిష్టి కుటుంబానికి సంబంధించినంతవరకు గరిష్ఠ పరిమితిని నిర్ణయించడానికి సాలీనా 5,400 రూపాయల నికరాదాయానికి ఐదురుగురుకంటె ఎక్కువ ఉన్నప్రతిసభ్యునికి అదనంగా 1200 రూపాయల చొప్పున చేర్చటం జరుగుతుంది.

గరిష్ఠ పరిమితి నిర్ణయానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న వ్యవసాయ పరిస్థితులు పరిగణనలోకి తీసుకొనబడతాయి. ఆ తర్వాత ప్రతి ప్రాంతంలో, ప్రతియొక్క తరగతికి చెందిన భూమికి, దానిభూసారాన్ని బట్టి సాలీనా 5,400 రూపాయల నికరాదాయం (గరిష్ఠ పరిమితి ఆదాయం) రావటానికి సాధారణంగా ఎంత భూమి అవసరమవుతుందో నిర్ణయించి ప్రకటించబడుతుంది. అలా నిర్ణయించబడి, ప్రకటించబడిన భూమి "ప్రమాణీకరించబడిన గరిష్ఠ కమతంగా" పరిగణింపబడుతుంది.

ప్రతి వ్యక్తి ప్రమాణీకరించ బడిన గరిష్ఠ కమతానికి లోబడి ఎంత భూమైనా ఉంచుకోవచ్చు. ప్రకటించబడిన తేదీ నాడు ఏ వ్యక్తి వద్దనైనా ప్రమాణీకరించబడిన గరిష్ఠ కమతానికిమించిన భూమి ఉన్నట్టయితే ఆ తేదీ నాటినుంచి 90 రోజులలోగా ఆ వ్యక్తి తన వద్ద ఎంత భూమి అధికంగా ఉన్నది. స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారికి తెలియజేయాలి. ఆ రెవెన్యూ అధికారి ఆ భూమిలో గత మూడేళ్ళలో పండించబడిన పంటలను ఆ పంటలకు గత పదేళ్ళలో ఉన్న సగటు ధరను దృష్టిలో ఉంచుకొని "నికరాదాయాన్ని" నిర్ణయిస్తాడు, తోటలకు, పశువుల మేతకు ఉపయోగించ బడుతున్న భూములకు గరిష్ఠ పరిమితిని నిర్ణయించడానికి ఆ ప్రాంతంలో వ్యవసాయ పరిస్థితుల దృష్ట్యా ఆ భూములలో సాధారణ పంటలు పండించినట్టయితే పైన ప్రస్తావించినట్టు మూడు సంవత్సరాలలో ఎంత ఆదాయం వచ్చేదో పరిగణనలోకి తీసుకోబడుతుంది.

రెవెన్యూ అధికారి అలా నిర్ణయించబడిన నికరాదాయం గరిష్ఠ పరిమితి (ఆదాయం)తో సమానంగా కాని దానికన్న తక్కువ కాని ఉన్న పక్షంలో ఆ వ్యక్తికి ఆ భూమిని ఉంచుకొనడానికి అనుమతి ఇవ్వబడుతుంది, ఒకవేళ అలా నిర్ణయించబడిన నికరాదాయం గరిష్ఠ పరిమితికంటె ఎక్కువగా ఉన్న పక్షంలో గరిష్ఠ పరిమితి వరకు భూ వసతిని ఉంచుకొని అధికంగా ఉన్న భూమిని ప్రభుత్వ స్వాధీనం చేయవలసి ఉంటుంది, అయితే ఎట్టి పరిస్థితిలోను ఒక వ్యక్తి, ఉంచుకున్న భూమి ప్రమాణీకరించబడిన గరిష్ఠ పరిమితి కంటె తగ్గిపోయే విధంగా చేయటం జరుగదు.

ఒక వ్యక్తి నుంచి ఈ విధంగా స్వాధీనం చేసుకున్న భూమికి ప్రభుత్వం పరిహారం నగదు రూపంలో కాని, బాండుల రూపంలో కాని, కొంత నగదు, కొంత బాండుల రూపంలో కాని చెల్లిస్తుంది. పరిహారం ప్రభుత్వ పరం చేసిన భూమిలో వచ్చే నికరాదాయానికి పదిరెట్లు నుంచి ఐదురెట్లు వరకు ఉంటుంది. భూ వసతి పెరిగిన పరిహారం అంచెల వారీగా తగ్గిపోతుంది. ఇలా ప్రభుత్వ పరంచేసిన భూమికి ఎవరైనా కౌలు దారు ఉంటే పరిహారంలో నుంచి ఒక సంవత్సరపు నికరాదాయం కౌలు దారుకుఇచ్చి వేయబడుతుంది తక్కిన భాగం భూస్వామికి ఇవ్వబడుతుంది. ఎవ్వరూ కౌలుదారు లేకపోతే పూర్తి పరిహారం భూస్వామికే ఇవ్వబడుతుంది. ఒకవేళ భూస్వామి పరిమిత హక్కుదారైతే గరిష్ఠ పరిమితికి మించి ఆయన స్వాధీనంలోఉన్న భూమి దాని ఉత్తరాధికారికి చెందుతుంది. ఉత్తరాధికారి అట్టి భూమికి ప్రభుత్వ నిర్ణయించిన ప్రమాణాల ప్రకారం ఇవ్వవగు పరిహారంలో 5 శాతం సాలీనా పరిమిత హక్కుదారుకు, హక్కు గడువు తీరేవరకు చెల్లించవలసి ఉంటుంది పరిమిత హక్కుదారునుంచి పొందిన భూమితో కలిపి ఉత్తరాధికారివద్ద గరిష్ఠ వసతికి మించి, లేదా గరిష్ఠ ఆదాయానికి మించిన ఆదాయం తేగల భూమిఉన్నట్లయితే ఎక్కువగా ఉన్న భూమిని ప్రభుత్వ పరం చేయవలసి ఉంటుంది.

తనఖా పుచ్చుకొన్నందున ఫలసాయం పొందుతున్న వ్యక్తి ప్రభుత్వపరం చేసిన భూమి తనఖాదారు స్వాధీనం చేయబడుతుంది. ఆయన బాకీని తీర్చివేయవలసి ఉంటుంది. కౌలు దారు చేత ప్రభుత్వపరం చేయబడిన భూమి భూస్వామి స్వాధీనంలోకి వస్తుంది, ఆయన కౌలుదారుకు ఒక సంవత్సరపు నికరాదాయం పరిహార రూపంలో చెల్లించవలసి ఉంటుంది.

ఇకముందు సంపాదించే భూవసతికి ప్రస్తుత గరిష్ఠ ప్రమాణంలో మూడింట రెండువంతులు, అనగా సాలీనా 3600 రూపాయలు నికరాదాయం వచ్చే భూవసతి గరిష్ఠ ప్రమాణంగా నిర్ణయించబడినది. దీని ప్రకారం ఇకముందు ప్రస్తుత గరిష్ఠ ప్రమాణంలో మూడింట రెండు వంతులకు మించి భూమిని కొనటానికి కాని, కౌలుకు తీసుకొనటానికి గాని, తాకట్టు పుచ్చుకొనటానికి కాని వీలుండదు

ఇకముందు ఈపరిమితికి మించి ఎవరైనా అదనంగా భూమిని స్వాధీనం చేసుకొన్నట్లయితే, అట్టి భూమిలో అట్టి వ్యక్తులకు గల హక్కులన్నీ పోతుత్వానికి సంక్రమిస్తాయి. పైగా, విధి ప్రకారం, అట్టి భూమికి ఎట్టి పరిహారం ఇవ్వబడదు, ముందుముందు ఎవరికైనా వారసత్వపు హక్కుల ద్వారా గాని ఇతర విధాలగాని వారిమితికంటె మించి భూమి లభిస్తే సదరు వ్యక్తి నిర్దేశించబడిన గడువులోగా సదరు విషయాన్ని తెలియ పరచాలి ఆ తర్వాత అతని విషయంలో ప్రస్తుత కమతాలకు వర్తించే చట్ట నిబంధనలు వర్తింప జేయ బడగలవు.

పచ్చిక బయళ్ళు

గరిష్ఠ భూవసతికి మించి అందులో మూడోభాగం మేరకు పశువులను మేపుకొనటానికిగాను అదనంగా భూమినిసంపాదించుకొనటానికి బిల్లులో అవకాశం కల్పించ బడినది.

తెలంగాణా రక్షిత కౌలుదార్లు

రాష్ట్ర ప్రభుత్వం ప్రచురించిన బిల్లులో తెలంగాణా రక్షిత కౌలుదార్లకు సంబంధించి కొన్ని ప్రత్యేక నిబంధనలు ప్రవేశ పెట్టబడినవి.

ప్రస్తుతం, తెలంగాణాలో, కుటుంబ కమతానికి మించకుండా, తన ఆధీనంలో ఉన్న భూమిని భూస్వామి నుంచి కొన్ని షరతులకు లోబడి కొనుక్కొనటానికి రక్షిత కౌలు దారుకు హక్కు ఇవ్వబడినది. ఈ పరిమితిని ఇప్పుడు తొలగిస్తున్నారు. భూస్వామి స్వంత సేద్యం నిమిత్తం తిరిగి స్వాధీనం చేసుకుంటానని రిజర్వ్ చేసుకొన్న భూమి తప్పించి, రక్షిత దారులు తమ స్వాధీనంలో ఉన్న భూమిని ఇప్పుడు కొనుక్కోవచ్చును. అయితే, రక్షితకౌలు దారు భూమి కమతాలకు సంబంధించిన బిల్లులో నిర్దేశించ బడినపరిమితికిమించి భూమిని కొనరాదు. ఈ పరిమితి మించి రక్షిత కౌలుదారు అధీనంలో ఉన్న మిగులు భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది. అట్టి భూములకు ఇవ్వదగు నష్టపరిహారాన్ని భూస్వామికి, రక్షిత కౌలుదారుకు ఇక్కడ నిష్పత్తి పంచిఇస్తారు.

హైదరాబాద్ కౌలుదారీ చట్ట సవరణకు మరొక బిల్లు

భూకమతాలకు గరిష్ఠ పరిమితి నిర్దేశించటానికి సంబంధించిన పైబిల్లుగాక, హైదరాబాద్ కౌలు దారీ చట్టాన్ని అమలు పరచటంలో ఎదురైన ఇబ్బందులను తొలగించే నిమిత్తం సదరు చట్టాన్ని సవరించటానికిగాను మరొక బిల్లును ప్రవేశపెట్టాలని ప్రభుత్వం యోచిస్తున్నది. కౌలుదారీ చట్టంలోని 47 వ సెక్షన్ ప్రకారం కలెక్టర్ అనుమతి తీసుకోకుండా అన్యాక్రాంతం చేయబడిన భూముల విషయంలో కొన్ని షరతులపై అట్టి అన్యాక్రాంతాలను చట్ట సమ్మతమైనవిగా ప్రభుత్వం ప్రకటించవలసిన అవసరం తెలంగాణాలో అమలులోనున్న హైదరాబాద్ కౌలుదారీ చట్టానికి, ఆంధ్ర ప్రాంతంలో అమలులోనున్న ఆంధ్ర కౌలుదారీ చట్టానికిలభించే విధంగా వర్తించే కౌలుదారీ కనీసపు రూపాన్ని (కనీస కౌలు దారీ చట్టాలను ఒకే విధంగా వర్తించే కౌలుదారీ కనీసపు రూపాన్ని దేశంలోని కూడా రాష్ట్ర) ప్రభుత్వం నిర్ణయించినది, ఇంతేగాక, భూకమతాల విచ్ఛిన్నం కాకుండా చూడటానికి నిర్దేశించ బడిన హైదరాబాద్ కౌలుదారీ చట్టాన్ని తగు మార్పులతో ఆంధ్ర ప్రాంతానికి వర్తింప జేయాలని ప్రభుత్వం యోచిస్తున్నది. సమగ్రసమతంగా భూమి సాగు, నిర్వహణ, సహకార వ్యవసాయం ఇత్యాది విషయాలకు సంబంధించి ప్రత్యేకంగా మరొక శాసనాన్ని రూపొందించాలని కూడా ప్రభుత్వం యోచిస్తున్నది. మద్రాస్ ఎస్టేట్ల రద్దు చట్టం ప్రకారం ఎస్టేట్ దార్లకు బాండుల రూపంలో పరిహారం చెల్లించటానికి సంబంధించిన శాసనం కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

ప్రధాని ఉత్తర్వు కూడా చెల్లని చోటు

అలహాబాద్, జూలై 15

ప్రధాని నెహ్రూ తమ స్వంత నియోజక వర్గంలోని హాండియా గ్రామాన్ని చూడవచ్చినప్పుడు ఈ రోజున ఆయనతోపాటు అనావృష్టితో బాధపడుతున్న ఈ ప్రాంతానికి

జాతీయ సమైక్యత సాధనకు హిందీ

విజయవాడ సభలో శ్రీమతి సచార్ ఉద్బోధ

విజయవాడ, జూలై 15

ఈ నెల 13 వ తేదీన విజయవాడ హిందీ ప్రేమీ మండలి ఆధ్వర్యమున జరిగిన మహాసభకు ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘమే సంఘ కార్యదర్శి శ్రీమతి జమునాబాయి అధ్యక్షత వహించిన కృష్ణా జిల్లా కలెక్టరు శ్రీ గంగోపాధ్యాయగారు 500 మంది పరీక్షార్థులకు సర్టిఫికేట్లు, బహుమతులు పంచిరి. మండలి కార్యదర్శి శ్రీ వేమూరి రాధాకృష్ణమూర్తి విజయవాడ పట్టణంలో జరుగుచున్న హిందీ ప్రచార వివరములను తెలియజేసిరి.

మహాసభకు అధ్యక్షత వహించవలసిన శ్రీమతి లలితా సచార్ గారు కొంచం సుస్తీగా ఉన్నందున హైదరాబాదునుండి రాజాలక తమ అధ్యక్షోపన్యాసమును ప్రత్యేక దూత ద్వారా పంపించారు వారి ఉపన్యాసాన్ని శ్రీమతి సుశీలా గంగ్వాల్ గారు చదివారు. శ్రీమతి లలితా సచార్ గారు తమ ఉపన్యాసంలో దేశభాష ఆవశ్యకతను తెలిపి, మహాత్మా గాంధీ ప్రారంభించిన యీ ఉద్యమం ఫలిస్తున్నందుకు సంతోషము వెలిబుచ్చుచు, యింకను ఎక్కువ విరివిగా పని చేయవలసియున్నదని, తద్వారా భారతావని ఐక్యతను నిలుపవలెనని, ఐక్యత లేనిదే భారత దేశ స్వాతంత్ర్యం నిలవజాలదని ఉద్బోధించారు హిందీ పరీక్షలలో ఉత్తీర్ణులైన వందలాది పరీక్షార్థులను శ్రీమతి సచార్ అభినందించారు.

సభాధ్యక్షురాలు శ్రీమతి జమునాబాయి గారు మహిళా ఉద్యమమును గురించి, నేడు ఆంధ్రప్రదేశ్ లోని మహిళాజగత్తులోకనబడుచున్న జాగృతి విద్యావిపాసనుగురించి వివరించి హిందీ భాషాప్రాయోజనమే గాక, హిందీ ప్రచారమునకు కూడా స్త్రీలు ఆంధ్ర దేశమున కృషి చేస్తున్నందుకు సంతోషం ప్రకటించిరి.

కృష్ణాజిల్లా కలెక్టర్ శ్రీ గంగోపాధ్యాయ హిందీ ప్రచారావశ్యకతను గురించి మాట్లాడిరి విజయవాడ హిందీ ప్రేమీ మండలి వారి కృషిని ప్రశంసిస్తూ పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్లు బహూకరించిరి.

శ్రీ శాకవరపు భావనారాయణ గారి ధన్యవాదములతో సభ జయప్రదముగా ముగిసినది.

ఇప్పగూడెంలో కుంటలకు గండ్లు

లక్ష రూపాయల పంట నష్టం

ఇప్పగూడెం, జూలై 15

జనగామ తాలూకాలోని ఇప్పగూడెంలో గత సంవత్సరము అనావృష్టి కారణాన ప్రజలందరు వలసపోయి అచటనే జీవించు చున్నారు ఈ సంవత్సరము అతివృష్టి వలన గ్రామములో గల 20 కుంటలు గండ్లుపడి తెగి పోయినవి. కుంటలు తెగుటమూలమున దాదాపు 400 ఎకరముల తరి భూమి సేద్యము చేయ వీలుపడక దాదాపు 100,000 రూపాయల నష్టం కలిగినది. పునాస పంటలు కూడా మోటకట్టుక పోయి పైరు నష్టమైనది.

తెగి పోయిన కుంటలకు శాశ్వతిక మరామత్తుకు అర్జీ ఇస్తూ, పునాస పంటల కిస్తు మాఫీ ఇవ్వవలసి గలరని ప్రభుత్వాన్ని పీడితులు అభ్యర్థిస్తున్నారు.

ప్రత్యేక పోలీసు శాఖ

మే నెలలో రద్దు కొత్తతేసులు

న్యూఢిల్లీ, జూలై 16

భారత ప్రభుత్వ ప్రత్యేక పోలీసు శాఖవారు 1953 మే నెలలో బహిరంగ విచారణలు జరుపనున్న 69 కేసులలోను 82 మంది ప్రభుత్వోద్యోగులకు సంబంధం వున్నదనీ, వారిలో సైనిక, నౌకాదళ ఉద్యోగులు, అధికారులు, ఆదాయపు పన్నుశాఖ, కేంద్ర ఎక్సైజు శాఖ, సప్లయీస్ శాఖలకు చెందిన గెజిటెడ్ ఉద్యోగులున్నారని ప్రకటించబడింది. శాఖాధిపతులద్వారా చర్య తీసుకోబడినవారు 80 మంది అనీ, వారిలో 4 గురు గెజిటెడ్ ఉద్యోగులనీ తెలుస్తున్నది.

న్యాయస్థానాల చేత శిక్షలు విధించబడిన వారిలో 3 మంది ప్రభుత్వోద్యోగులు, నలుగురు ప్రయివేటు వ్యక్తులు, జరిమానా విధింపబడినవి, ద్రవ్యాపహరణ మోసం, దొంగసంతకాలు చేయడం మొదలైన నేరాలకు వారికి శిక్షలు విధించబడ్డాయి.

పెద్దవర్గం కూడా వచ్చుకది.

శ్రీ నెహ్రూ పడవవాళ్ళ సమావేశంలో మాట్లాడుతూ కొన్ని విషయాలు మనుష్యుల చేతుల్లో లేవని, ఉదాహరణకు వానను తీసుకుంటే తాను ఉత్తర్వు జారీచేసినా వానపడక మానదని ప్రధాని అన్నారు, కాని అప్పుడేదిన్నగా జల్లు ప్రారంభించి, తర్వాత పెద్ద వర్షం పడింది.

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఋణం

నిర్ణీత మొత్తం సేకరణ

బొంబాయి, జూలై 16

1970 లో తిరిగి చెల్లించవలసి 4.2 శాతం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఋణంలో కోరినంత మొత్తం లభించినందు ఋణ సేకరణ నిలిపివేయబడినదని రిజర్వుబ్యాంకు ఈరోజున ప్రకటించినది.

కేరళ, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలు 4.25 శాతం అభివృద్ధి ఋణాలలో అంతకన్నా కనికంటె ఎక్కువ మొత్తాలు వసూలైనందున ఆ ఋణాల సేకరణ కూడా నిలిపివేయబడినట్టు రిజర్వుబ్యాంకు ప్రకటించినది.

రోడ్ల మరమ్మతులు

హైదరాబాద్, జూలై 15

గడచిన కొలది రోజులలో పడిన భారీ వర్షాలవల్ల దిగువ పేర్కొన్న రోడ్లలో గండ్లుపడిన కారణంగా రాకపోకలు నిలిపివేయబడినవి, మరమ్మతులు పూర్తి అగునంతవరకు రాకపోకలు తిరిగి ప్రారంభించబడగలవు.

1. మెదక్-బోధన్ రోడ్డులో ఎల్లారెడ్డి, నిజాంసాగర్ మధ్యలో 23 మైలులో

2. కామారెడ్డి-ఎల్లారెడ్డి రోడ్డులో 18 వ మైలులో.

హైదరాబాదు నుండి నిజాంసాగర్ వైపు వెళ్ళే ట్రాఫిక్ అంతా సంగారెడ్డి మీదుగా వెళ్ళాలి. కామారెడ్డి నుండి నిజాం సాగర్ వెళ్ళే ట్రాఫిక్ అంతా రామాయణ

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం- పబ్లిక్ వర్క్స్ శాఖ
సేద్యపు నీటి పారుదల విభాగం

టెండర్ నోటీసు

1 కరీంనగర్ జిల్లా మంథెన తాలూకా చింతకాని గ్రామంలోని గుడిసె చెరువుకు అత్యవసర మరమ్మతులు చేయుటకై కరీంనగర్ డివిజన్ యిరిగేషన్ ప్రాంచి పి డబ్ల్యు. డి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఇరిగేషన్ కరీంనగర్ లోని వారి కార్యాలయంలో ది 14-8-1958 సా 3-30 గంటలవరకు రిజిస్టరైన కంట్రాక్టర్ల వద్ద నుండి సీలు చేయబడిన టెండర్లు స్వీకరించబడును.

2. టెండర్లు అదే రోజు సా. 4 గంటలకు తెరువబడును. టెండరు తెరచు సమయమున టెండరుదార్ల అధికార ప్రతినిధులు హాజరు అగుటకు అనుమతించబడుదురు.

వ. నెం.	వివరములు	వర్గన
1	కంట్రాక్టు పద్ధతి	రూ 1,06,478 లకు పూర్తి కంట్రాక్టు
2	బయానా ధనము	రూ. 2,663
3.	అగ్రిమెంటు బాండు స్టాంపు సమయాన చెల్లించవలసిన సెక్యూరిటీ ధరావత్తు	రూ. 2,663
4	పని పూర్తి చేయవలసిన కాల పరిమితి	ఒక సంవత్సరం

టెండరు పత్రములు 21-7-1958 నుండి 8-8-1958 వరకు దిగువ సంతకం చేసిన అధికారి కార్యాలయము నుండి ఆఫీసు వేళలలో అమ్మకం పన్నుతోసహా రు 6-12 లు చెల్లించి దరఖాస్తు చేసి పొందవచ్చును.

సం. మొహిసినుద్దీన్ హక్కాని, బి. ఎ.,
బి. ఇ., ఎ. యం. ఐ. ఇ.
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఇరిగేషన్,
కరీంనగర్ డివిజన్

ముద్రణ, * ప్యాకింగ్
లేఖనము * ర్యాపింగులకు

సిర్పూరు
కాగితమును

ఆర్ట్ పేపర్, క్రోమోబోర్డులతోసహా అన్నిరకములైన
కాగితములను తయారుచేయువారు

క్రీమ్‌లెయిడ్, కలర్ ప్రింటింగ్
మా ప్రత్యేకత

ది సిర్పూర్ పేపర్ మిల్సు
లిమిటెడ్
సిర్పూర్—కాగజ్‌నగర్, సెంట్రల్ రైల్వే

"కుటుంబానికి ఒక ప్రణాళిక"

సమాజాభివృద్ధి సలహా సంఘ సమావేశంలో చర్చ

హైదరాబాద్, జూలై 15

సామాజికాభివృద్ధి విషయాలను పరిశీలించే శాసన సభ్యుల రాష్ట్ర సలహా సంఘం రెండవ సమావేశం జూలై 8 9 తేదీలలో జరిగింది. ముఖ్యమంత్రి శ్రీ నీలం. సంజీవ రెడ్డి గారధ్యక్షత వహించారు. ప్లానింగ్ శాఖామాత్యులు శ్రీ వి. బి. రాజు గారు, వ్యవసాయ శాఖామాత్యులు శ్రీ పి. తిమ్మారెడ్డిగారు, విద్యాశాఖామాత్యులు శ్రీ యస్. బి. పి. పట్టాభి రామారావుగారు, రవాణాశాఖ శాఖామాత్యులు శ్రీ యం నరసింగరావుగారు, పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు హాజరైనారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్లానింగ్ శాఖ కార్యదర్శి, వివిధ ప్రభుత్వ శాఖాధిపతులు, యితర అధికారులు కూడా హాజరైనారు

అభివృద్ధి బ్లాకులలో జరుగుతున్న కార్యక్రమాలు సమావేశంలో సమీక్షించబడినవి. పంచాయతీ సమితుల నిర్మాణ పథకమును గురించి సంఘ సభ్యులు శ్రద్ధగా చర్చించారు, అంశేకాక, ప్రతి జిల్లాలోనూ ఒక బ్లాకు గ్రామంలో ప్రతి కుటుంబానికొక ప్రణాళిక' అనే పథకమును అమలు పరచే విషయం కూడా శ్రద్ధగా పరిశీలించబడింది. సభ్యులు అనేక సూచనలు చేశారు, ప్రతి కుటుంబానికొక ప్రణాళిక పథకము యొక్క ఆశయాలను గురించి ముఖ్యమంత్రి వివరించారు, ప్రతి కుటుంబమును యీ పథకము క్రిందికి గొనివచ్చి, దాని జీవన ప్రమాణము పెంచ వలసినంత ప్రతి కుటుంబానికి ఒక ప్రణాళిక వేసి దానిని 2 నుండి 5 సంవత్సరాలలోగా అమలు పరచుటయే మార్గమని వారు పేర్కొన్నారు. ఈ పథకం పైలట్ పథకం వంటిదనీ, దీని ఫలితాలను బట్టి అన్ని బ్లాకులకూ, గ్రామాలకు దీనిని విస్తరింపజేసే విషయం ఆలోచిస్తుందనీ ముఖ్యమంత్రి పేర్కొన్నారు. బ్లాకులలో స్త్రీజన సంక్షేమము, బాలబాలికల సంక్షేమమునకై ఉద్దేశించబడిన సంక్షేమ విస్తరణ ప్రాజెక్టు పథకమును గూడా సంఘంవారు ఆమోదించారు గ్రామ సేవకుల శిక్షణ కార్యక్రమ విషయాలు కూడా చర్చించబడినవి సభ్యులు అనేక అమూల్యమైన సలహాలు యిచ్చారు.

పత్రికా ప్రతినిధులు

హైదరాబాద్, జూలై 15

హైదరాబాదులోని పత్రికా రచయితలు ఆయా పత్రికల తరపున అధికార పత్రికా రచయితలుగా వ్యవహరించుటకై, దిన పత్రికల సంపాదకులు వారా సంస్థల సంపాదకులవద్దనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి, రాష్ట్ర పత్రికా ప్రతినిధులగురించు సంఘ 1958 ఆగస్టు 8 వ తేదీన సమావేశ మౌతున్నది. ఆ తేదీలోగా అందిన దరఖాస్తులు సంఘ పరిశీలనకు సమర్పించబడగలవు.

దరఖాస్తులు పంపునప్పుడు దిన పత్రికల, వారాపత్రికల సంపాదకులు తమ పత్రికా రచయితల పాస్ పోర్టు సైజు ఫొటోలను జతపరచవలెను.

రాష్ట్ర పత్రికా ప్రతినిధుల గురించిన నిబంధనల కాపీలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార, పౌర సంబంధముల శాఖ డైరెక్టరు వద్దనుండి పొందవచ్చును

కాంపౌండరీ పరీక్ష ఫలితాలు

హైదరాబాద్, జూలై 15

1958 జూన్ నెలతో నిర్వహించబడిన కాంపౌండర్ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలలో ద్వితీయ శ్రేణిలో 11 నెంబర్ అభ్యర్థి ఉత్తీర్ణుడైనట్టు పొరపాటున ప్రకటించబడిందని, 11 వ నెంబరుకు బదులు 10 వ నెంబర్ అభ్యర్థి ద్వితీయ శ్రేణి లో ఉత్తీర్ణుడైనాడని వైద్యశాఖ డైరెక్టర్ ప్రకటిస్తున్నారు

బొంబాయి, జూలై 15

రాజస్థాన్ అభివృద్ధి ఋణం పూర్తిగా చెల్లింపబడినందువల్ల దానిని విరాళాలు తీసుకొనటం ఆపివేసినట్టు రిజర్వు బ్యాంకు నేడు ప్రకటించినది.

టీరుపై లో అమెరికా సేనల ప్రవేశం
పచ్చి దురాక్రమణ

భద్రతా మండలిలో రష్యన్ ప్రతినిధి విమర్శ

ఐక్యరాజ్యసమితి, న్యూయార్కు, జూలై 15

లెబనాన్‌కు అమెరికన్ సేనలను పంపటం దురాక్రమణ చర్య తప్ప మరేమీకాదని, ఈ చర్యవల్ల పూర్తి ప్రపంచంలో యుద్ధం ప్రజ్వరిల్లే ప్రమాదం కలదని భద్రతా మండలిలో రష్యన్ ప్రతినిధి శ్రీ ఆర్కాడీ సొబొలోవ్ ఈరోజున ప్రకటించారు.

అమెరికా చర్యను తీవ్రంగా విమర్శిస్తూ శ్రీ సొబొలోవ్ లెబనాన్ తీరంలో ఈ రోజునే వెళ్ళి దిగిన అమెరికన్ నౌకాదళాలను "వెంటనే" ఉపసంహరించుకో వలసిందిగా కోరాలని 11 మంది సభ్యులు కల భద్రతా మండలిలో ఒక తీర్మానం ప్రవేశపెట్టారు.

అరబ్ దేశాల ఆంతరంగిక వ్యవహారాలలో సైనిక జోక్యం కలుగ జేసుకొనటం మానివేయాలని అమెరికాను ఆదేశించాలని కూడా ఆయన అన్నారు

ఈనాటి భద్రతా మండలి సమావేశాన్ని అమెరికా పిలిపించినది. లెబనాన్ ఆంతరంగిక వ్యవహారాలలో ఐక్యఅరబ్ రిపబ్లిక్ సామూహిక జోక్యం కలుగ జేసుకుంటున్నదని మే 22 నాడు చేయబడిన ఫిర్యాదుపై చర్చ జరపడానికనే వంకతో ఈనాటి సమావేశం పిలిపించినప్పటికీ, సమావేశకర్తల దృష్టిలో ఇరాక్ పరిస్థితి కూడా మెదులుతూ ఉన్నదన్నమాట సుస్పష్టం.

భద్రతామండలి ప్రసంగాలలో ఇరాక్ పరిస్థితి ప్రస్తావన అనేకసారులు తీసుకొని రాబడినది. సభ్యులందరూ ఇరాక్‌ను గురించిన ఆలోచనలోనే మమగ్నులై ఉన్నట్టు కన్పించారు. అమెరికన్ ప్రతినిధి హెన్రీ కాబట్ లాడ్జి ప్రసంగిస్తున్నప్పుడు. ఇంతకుముందు లెబనాన్ ఫిర్యాదుపై చర్చ జరిగినప్పుడు ఇరాక్ ప్రతినిధ్యం వహించిన డాక్టర్ మహమ్మద్ ఫదిక్ జమాల్ హత్య చేయబడినట్టు తెలిపాడు.

ఆరంభంలో ప్రస్తుతం ఇరాక్ ప్రతినిధిగా భద్రతా మండలిలో కూర్చున్న డాక్టర్ అబ్దుల్ మజీద్ అబ్బాస్‌ను పదవినుంచి తొలగించడానికి బాగ్దాద్ నుంచి ప్రయత్నం జరిగిందికాని ఫలించలేదు,

డాక్టర్ అబ్దుల్ అబ్బాస్ ఇరాక్ ప్రతినిధ్యం వహించటంలేదని బాగ్దాద్ నుంచి వచ్చిన ఒక సందేశం క్రమంగా లేదని సమితి ప్రధాన కార్యదర్శి మానిని తెలిపేశారు.

బాగ్దాద్ నుంచి పంపబడిన కేబుల్ ఒక వ్యక్తి సంతకమో గా పి లాంగ శాఖ అనే సంతకమ్మునది అయిన అన్నారు.

ఇరాక్ ప్రతినిధి స్థానమేమిటన్న విషయంపై వివరణ కావాలని ఇరాక్ ప్రతినిధి అర్కాడి సొబొలోవ్ తీవ్రంగా హెమర్ షెల్డు భద్రతామండలి పిలిపించబడినారు.

ఇరాక్‌లో నూతన ప్రభుత్వం ఏర్పడినట్టు తనకు బాగ్దాద్ రేడియో ద్వారా మాత్రమే తెలిసినదని, అధికారపూర్వకమేమీ తెలియదని ప్రధాన కార్యదర్శి అన్నారు. కాని ఇరాక్ కోర్డాన్‌ల కలయికతో ఏర్పడిన అరబ్ యూనియన్ రాజ్యాంగాన్ని కూడా గమనించాలని, దానిలో ఫైసల్ రాజు లేని సమయంలో జోర్డాన్ రాజు హుస్సేన్ అరబ్ యూనియన్ అధినేత కాగలడని ఉన్నదని ఆయన అన్నాడు.

హెమర్ షెల్డు అభిప్రాయంతాము ఏకీభవించాలనని సొబొలోవ్ అన్నారు.

ఇరాక్ ప్రతినిధిగురించి బాగ్దాద్ నుంచి సందేశం వచ్చిందని ప్రధాన కార్యదర్శి స్వయంగా ధృవపరచాలనీ ఇలా టెస్పుట నూతన అధికార పత్రాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం వాటిని ఆమోదించడమే సమంజసంగా ఉంటుందని సొబొలోవ్ అన్నారు.

పూర్వపు చెత్త ప్రభుత్వం కూలద్రోయబడినట్టు నూతన ఇరాక్ ప్రభుత్వం ప్రకటించినది. అందుచేత భద్రతా మండలి, ఐక్యరాజ్య సమితులకు సంబంధించినంతవరకు జోర్డాన్ రాజు ఉన్నట్టే లేదీ చెల్లనేరవని ఆయన అన్నారు,

భద్రతామండలి అధ్యక్షుడు, కొలంబియా ప్రతినిధి డాక్టర్ అల్ ఫోన్సో ఆరౌజో మాట్లాడుతు ఇరాక్ ప్రతినిధి అధికార పత్రాలపై ఓటింగ్ జరగాలని ఎవ్వరైనా సభ్యుడు కోరితే తప్ప చర్చనీయాంశాన్ని తీసుకొని ముందు కార్యక్రమంసాగించవచ్చునని అన్నారు

అప్పుడు భద్రతా మండలి తన అంతరంగిక వ్యవహారాలలో ఐక్య అరబ్ రిపబ్లిక్ సామూహిక జోక్యం కల్పించుకొంటున్నదని లెబనాన్ చేసిన ఫిర్యాదును లాంఛన ప్రాయంగా చర్చనీయాంశాల జాబితాలో చేర్చడానికి అంగీకరించినది.

తర్వాత లెబనాన్ ప్రతినిధి డాక్టర్ కరీం అజ్‌కౌల్, ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రతినిధి డాక్టర్ ఒమర్ లాత్‌ఫీ భద్రతామండలి టేబుల్ వద్దకు వచ్చి కూర్చోడానికి ఆహ్వానించబడినారు వీరికి ఓటుచేసే అధికారం మాత్రం ఉండదు.

అమెరికన్ ప్రతినిధి హెన్రీ కాబట్ లాడ్జి మాట్లాడుతూ భద్రతామండలి ఈనాడు తన చరిత్రలో ఎన్నడూలేనంత క్లిష్టసమస్యలను ఎదుర్కొంటున్నదని అన్నారు

బయటి దేశాలతో ప్రోత్సహింపబడిన వారి సహాయంతో సాగుతున్న తిరుగుబాటు కారణంగా లెబనాన్ స్వతంత్ర ప్రతిపత్తికి భంగం కలిగే ప్రమాదం రోజురోజుకీ పెరిగిపోతున్నదని ఆయన అన్నారు.

జోర్డాన్ రాజుకు వ్యతిరేకంగా కూడా అనేక కుట్రలు జరుగుతున్నట్టు గత కొన్ని నెలలలో వెల్లడైనది. ఇవన్ని టివల్ల మధ్య ప్రాచ్య దేశాల మధ్య సంబంధాలు స్థిరంగా ఉండజాలవనే విషయం స్పష్టమవుతున్నది ఇక ఇప్పుడు ఇరాక్‌లో రాజ్యాంగరీత్యా స్థాపించబడిన ప్రభుత్వాన్ని కని వినీ ఎరుగనంత కౌరంగా అధికారంనుంచి కూలద్రోయటం జరిగింది అని కూడా శ్రీ కాబట్ లాడ్జి అన్నారు.

లెబనాన్ ఫిర్యాదుపై భద్రతా మండలి ఇంతకు ముందు జరిపిన సమావేశంలో ఇరాక్ ప్రతినిధిగాపాల్గొన్న ఇరాక్ మాజీ విదేశాంగ మంత్రి డాక్టర్ మహమ్మద్ ఫదిక్ జమాల్ హత్య చేయబడినట్టు, ఆయన మృతదేహాన్ని క్రింద పడవేసి బాగ్దాద్ నగర వీధుల గుండ ఈడ్చుకుంటూ తీసుకొని వెళ్ళినట్టు తనకు సమాచార మందినదని శ్రీ లాడ్జి తెలిపాయి.

ఈ అమానుష చర్యలను ప్రపంచ దేశాల ప్రజలందరూ నిరసిస్తారు అని ఆయన అన్నారు,

ఈ పరిస్థితులలో లెబనాన్ అధ్యక్షుడు మిత్రదేశాల సహాయాన్ని కోరిన, వెంటనే చర్య తీసుకోవలసిన అంటివరిస్థితులు ఏర్పడినందున అమెరికా ఆయన కోరికను అంగీకరించి, సహాయం పూనుకొన్నదని శ్రీ లాడ్జి అన్నారు

లెబనాన్ ఆర్థిక పరిస్థితిని బాగుపరచడానికి ఆదేశానికి ఆర్థిక సహాయం చేయాలనికూడా అమెరికా ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ఆయన తెలిపారు.

"లెబనాన్ సహాయానికి వెళ్ళుటే మా ఉద్దేశ్య మేమిటో అందరికీ తెలిసినదే. మా అధ్యక్షుడు ఈ రోజు ఉదయమే ఆ విషయాన్ని స్పష్టీకరించారు మా సేనలు అక్కడ ఎవ్వరితోను శత్రుత్వం పెట్టుకొనడానికి వెళ్ళలేదు యుద్ధం చేయడానికి అంతకన్నా కాదు" అని ఆయన అన్నారు

"విదేశ జోక్యంవల్లనో లేక కల్లోల పరిస్థితి అదుపులో పెట్టడానికి ఐక్యరాజ్యసమితి తగు చర్యలు తీసుకొనలేనందువల్లనో లెబనాన్ ప్రభుత్వానికి మా సేనలు తోడ్పడుతూ ఉంటాయి అని కూడా ఆయన అన్నారు

"లెబనాన్‌కు అమెరికా సేనలను పంపటం సరియైన పద్ధతి కాదనే విషయాన్ని అందరికంటె ముందు మేమే అంగీకరిస్తాం" అని ఆయన ప్రకటించాడు.

"ఐక్యరాజ్యసమితి బాధ్యతను తీసుకొన్న మరుక్షణమే మా సేనలు ఉపసంహరించబడతాయి ఐక్య రాజ్య సమితి త్వరలోనే ఈ బాధ్యతను తాను స్వీకరించగలదని" అయిన ఆశాభావాన్ని ప్రకటించాడు.

ఈ ఆశయంతోనే మా లక్ష్యసాధనకు ప్రధాన కార్యదర్శితోను, సభ్యులతోను మేము సంప్రదింపులు సాగించగలమని కూడా ఆయన అన్నారు

"ఇరాక్ పరిస్థితి ఎలా పరిణమిస్తుందో ఇప్పుడే ఏమీ చెప్పజాలం కాని ఇరాక్, లెబనాన్ దేశాలలో వస్తున్న మార్పుల వల్ల ఇతర స్వతంత్ర దేశాలకు ప్రమాదం కలదు" అని ఆయన అన్నారు,

"వారు ప్రదర్శించిన నిర్దాక్షిణ్యతను 'చిన్నారి లెబనాన్' గట్టిగా ఎదుర్కొనజాలదు, జాతీయ స్వతంత్ర ప్రతిపత్తితో పనిలేకుండా ఏదేశంలోనైనా చట్టబద్ధమైన అధికారానికి బదులు, బల ప్రయోగంపై ఆధారపడే అధికారాన్ని ప్రవేశపెట్టడానికి ప్రయత్నించే శక్తులు మధ్య ప్రాచ్యంలో పనిచేస్తున్నాయని తీరి వల్ల వెల్లడైనది ఈ శక్తుల ఆటలను అరికట్టకపోతే మధ్య ప్రాచ్య దేశాల ప్రజలకు ఐక్యరాజ్య సమితి చార్టర్ ప్రకారం లభించవలసిన రక్షణను నిరాకరించినవారమై, వారిని అరాచకత్వంలో పడద్రోసిన భారమవుతాము ప్రతి దేశానికి తన స్వాతంత్ర్యాన్ని రక్షించుకొనడానికున్న అంతరిహిత అధికారాన్ని ఆధారంగా చేసుకొనే అమెరికా ఈ చర్య తీసుకుంటున్నది" అని ఆయన అన్నారు.

వార్తలు

శుక్రవారం, జూలై 18, 1958

హైదరాబాద్

405.4 మీటర్లు (740 కిలోసై)

ఉ॥ 6-50 సుప్రభాత్ కార్యక్రమ వివరణ 7-00 తెలుగున వార్తలు 7-15 వాగీశ్వరి నారాయణ్ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 హిందూస్థానీ సంగీతపాఠము 8-45 భజన్ 9-00 ప్రసార సమాప్తి

మ॥ 12-30 భజన్, గీత్ 1-00 శ్రీ సంసార్ (ఉర్దూ) 1-45 వాద్య సంగీత్ 1-50 తెలుగున వార్తలు 2-00 సుగమ్ సంగీతము 2-10 ఉర్దూలో వార్తలు 2-20 ఉన్నత పాఠశాల విద్యార్థులకు 2-50 విరామ సంగీతము 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు 3-30 విరామ సంగీతము 3-45 పాఠశాలలకు (ఉర్దూ) 4-15 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామసీమ 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామసీమ 7-30 ముసిరి సుబ్రహ్మణ్యఅయ్యర్ 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 సుగమ్ సంగీత్ 9-50 గాంధీచర్చ 10-00 అతీజుర్ రహమాన్: తుమి, దాదా 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

విజయవాడ

857.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రోదయం 6-35 ప్రసార తరంగిణి 6-40 భక్తిరంజని 7-00 తెలుగున వార్తలు 7-15 రామవరపు సుబ్బారావు: వీణ 7-40 గాంధీచర్చ-భజనావళి 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి

మ॥ 1 00 సుగమ్ సంగీత్ 1-30 శాస్త్రీయ వాద్యసంగీత్ విలాయత్ ఖాన్: సితార్ 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగున వార్తలు 2-00 వేణువు: నిలయవిద్యాసుడు 2-30 ఉన్నత పాఠశాల విద్యార్థులకు 3-50 వేణువు: నిలయ విద్యాసుడు 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు 3-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము ప్రకటనలు ధరల వాతావరణము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ముసిరి సుబ్రహ్మణ్యఅయ్యర్ 9-00 ఆంగ్లమున వార్తలు 9 15 వరూధిని (వాటిక) 9-30 సుగమ్ సంగీత 9-50 రామవరపు సుబ్బారావు వీణ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

కంప్రెస్డ్ డిప్లొమా పరీక్షల

హైదరాబాద్, జూలై 15

హైదరాబాదులో, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక విద్యా, శిక్షణ బోర్డు కాకినాడ, అనంతపురం ఇంజనీరింగ్ కళాశాలలలో 1958 సెప్టెంబరు 1 వ వారంలో సివిల్, ఎలెక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగ్ విషయాలలో కంప్రెస్డ్ డిప్లొమా (సప్లిమెంటరీ) పరీక్షలు నిర్వహిస్తారు ఈ పరీక్షలకు హాజరుగోరువారు కాకినాడ, అనంతపురం ఇంజనీరింగ్ కళాశాలల ప్రిన్సిపాలుల వద్దనుండి దరఖాస్తులు పొందవచ్చును. దరఖాస్తులు ప్రిన్సిపాలులకు చేరవలసిన చివరిగడువు ఆగస్టు 14

నగరంలో నేడు

నవ్య సాహితీ సమితి, వేమన్నాంధ్ర భాషాసిలయం, సంయుక్త ఆధ్వర్యాన 6 గంటలకు భాషాసిలయంలో శ్రీయుతులు, మాడపాటి హనుమంతరావు గారు, ఆనందం, శ్రీ కోడి, శ్రీమతి పల్లిందల సరస్వతీ గారలు ఎగువ సభ్యత్వాన్ని పొందినందుకు సన్మానము జరుపబడును. శ్రీ బోయి భీమన్న అధ్యక్షత వహిస్తారు, శ్రీయుతులు బురుగంపల్లి రామయ్య అక్కినేపల్లి జానకి రామయ్య ఉపన్యసిస్తారు, శ్రీయుతులు మురయా, జూలూరు హనుమంతరావు వాద్యగానము చేస్తారు.

నేపాల్ వైదేశిక విధానం

ఇండియాతో రహస్య ఒప్పందం ఉన్నదనే పత్రికా ప్రకటనల ఖండన

ఖాట్మండూ, జూలై 14

నేపాలు వైదేశిక విధానాన్ని ఇండియా అంగీకారానికి అనుమతికి లోబడి ఉండేటట్లు చేసే రహస్య ఒప్పందాన్ని ఇరువైపు దేశాలూ చేసుకున్నవనే వార్తను నేపాలీస్ వైదేశిక శాఖవారు ఈ రోజున ఖండించారు.

ఈ విషయమై ఒక నేపాలీస్ పత్రిక ప్రకటించిన వార్త ప్రజలను తప్పుతోవలలో పెట్టేదనీ, ద్వేష పూరితమైనదనీ వైదేశిక కార్యాలయం వర్ణిస్తూ ఆ వార్త నిజం కాదని అన్నది.

ఒక రాజకీయ వార్తా పత్రిక మొదట ఈ వార్తను ప్రచురించింది. తరువాత ఇతర పత్రికలు ప్రచురించాయి, నేపాలీస్ విదేశాంగ మంత్రి, ఇంకొక రిద్దరు నేపాలీస్ మంత్రులూ 1954 లో ఢిల్లీ వెళ్ళి అక్కడ భారత ప్రధాని శ్రీ నెహ్రూతో సంప్రదింపులు జరిపి, 7 క్లాజులు గల ఒక ఒప్పందంలో సంతకం చేశారని గూడా పత్రికలు వరోసగ చేశాయి. వైదేశిక వ్యవహారాలకు సంబంధించిన అన్ని విషయాలలోనూ నేపాలు భారత దేశంతో సంప్రదించి భారత దేశము యొక్క అనుమతి పొందాలనీ, ముఖ్యంగా నేపాలు-చైనా సంబంధాల విషయంలో ఇట్టి అంగీకారం పొందాలని ఆ ఒప్పందం (ఎయిడీ మెమొయిర్) నిర్వచిస్తున్నదని పత్రికలు ప్రచురించాయి.

నేపాల్ నుంచి మంత్రులెవ్వరూ ఇండియా వెళ్ళలేదనీ, ఒప్పందంలో సంతకం చేయలేదనీ నేపాలు వైదేశిక శాఖ తన ప్రకటనలో అన్నది.

6వ సంయుక్త వారం!
సిప్పీ ఫిల్మ్స్ వారి
12 గంటలు
(12 'O' Clock)-(రైజ్డ్)
గురుదత్, వహీదా రెహమాన్, జానీవాకర్, రెహమాన్,
అశోక్ హైదరాబాద్ (Trupix) మనోహర్ సికింద్రాబాద్
- విజయ రిలీజ్ -

విజయవంతమైన 8వ సంయుక్త వారం!
రాజరాజేశ్వరి ఫిలిం కంపెనీ వారి
శ్రీ కృష్ణ మాయ
(నారద సంసారం)
రీగల్—ఖైరతాబాద్
సుందర్ అమ్మం (Trupix) జి ఆర్. టాకీస్ హనుమకొండ
- చామియా రిలీజ్ -

విజయవంతమైన 6వ సంయుక్తవారం!
వినోద ప్రొడక్షన్స్ వారి
మహాదేవి
సావిత్రి, ఎమ్. ఎన్. రాజం, ఎమ్. జి. రామచంద్రన్
సాగర్ హైదరాబాద్ చిత్ర సికింద్రాబాద్
రామాటాకీస్ కొత్తగూడెం రాధాకృష్ణ మహబూబ్‌నగర్
(Cima) - పూర్ణా రిలీజ్ -

విజయవంతమైన 4 వ సంయుక్త వారం!
ప్రతిభా వారి
దొంగలున్నారు జాగ్రత్త
జి. వరలక్ష్మి, గిరిజ, జగ్గయ్య, రాజనాల, హేమలత, శివరావు, గుమ్మడి పూర్ణా రిలీజ్
కమల్ హైదరాబాద్ ప్యారడైజ్ సికింద్రాబాద్
ఆటల సమయాలు: 6-00, 9-30
ఇంకా: రాజరాజేశ్వరి—వరంగల్

జయప్రదమైన 4వ సంయుక్త వారం!
జలరుహా వారి
రాజనందిని
అంజలి, జి. వరలక్ష్మి, కృష్ణకుమారి, గిరిజ, రాగిణి, ఎస్. టి. రామారావు, ఆర్. నాగేశ్వరరావు, రేలంగి, గుమ్మడి, రాజనాల, శర్మ, మహాలింగం
దీపక్—హైదరాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్
ఆటలసమయాలు: 5-15, 9-30 ఆటల సమయాలు: 6-00, 9-30.
రామా (వౌదరి) వరంగల్
(Cima) — నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్ —

ఈ చిత్రంలో నటించినంత అద్భుతంగా మధుబాల, ప్రదీప్‌కుమార్ ఏ చిత్రంలో నటించలేదు
దీప్ అండ్ ప్రదీప్ వారి
పోలీస్
మధుబాల, ప్రదీప్‌కుమార్, నాదిరా, అన్వర్ హుసేన్, లాల్ మెహరా, దీప్ ఘోస్లా, ఘూమల్, మీర్జాముషరాఫ్, ఓంప్రకాశ్, భగవాన్, (గెస్టు ఆర్టిస్టు)
సంగీతం: హేమంత్‌కుమార్ దర్శకత్వం: కాళిదాస్
ప్రభాత్—హైదరాబాద్ అజంతా—సికింద్రాబాద్
ఇవాళ ప్రభాత్‌లో మాత్రం 8-30 గంటలకుమ్యాటినీ గలదు
(Trupix)

కలకత్తా సమీపంలో పోలీసు ఉద్యోగి హత్య

కలకత్తా, జూలై 16

ఇక్కడకు ఎనిమిది మైళ్ళ దూరంలో ఉన్న హరాకీ వద్ద మహేంద్ర దేవనాథ్ అనే ఒక అసిస్టెంట్ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్‌ను గత సోమవారం రాత్రి అతని గృహంలో ఎవరో హత్య చేసినట్టు ఇక్కడకు వార్తలు వచ్చినవి.

శ్రీ మహేంద్రదేవ్‌నాథ్ నిద్రపోవటానికి పక్కవద్దకు వెడుతూఉండగా, అతనితో పరిచయం ఉన్నఇద్దరువ్యక్తులు అతనిని చూడటానికివచ్చారట. వారిని సత్కరించే ఉద్దేశంతో శ్రీ దేవనాథ్ రెండుకప్పుల టీ తీసుకురమ్మని తన వౌకరును పంపించాడు కొద్దిసేపటి తర్వాత అతనిభార్యవచ్చి చూసేసరికి దీపంఆరిపోయి గదిఅంతా నీరవంగా ఉన్నది. భర్తను పేరుపెట్టి పిలిచినప్పటికానీ, సమాధానంలేదు.

ఈ లోగా, వౌకరు వచ్చి హాడావుడిగా పక్కఇంటికివెళ్ళి లాంతరు పట్టుకువచ్చాడు. దీపం వెలుగుచూస్తే శ్రీ దేవనాథ్ మెడమీద పెద్దగాయంతో చచ్చిపడి ఉన్నాడు. ఎవరికోసమైతే టీ పట్టుకువచ్చాడో వారెవ్వరూ మాయమయ్యారు.

బి. కాం. కోర్సు

హైదరాబాద్, జూలై 13

పాస్, ఎస్, సి పరీక్షలో ఒకేసారి కాక విడివిడిగా ఉత్తీర్ణులై, మొత్తంమీద 35 శాతమునకు తక్కువ మార్కులు సాధించి హైదరాబాదులోని కామర్స్ డిప్లొమా పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు మూడేండ్ల డిగ్రీ కోర్సు రెండవ సంవత్సర తరగతిలో చేరుటకు అర్హులు.

25 శాతం లేక అంతకు ఎక్కువ మార్కులతో కామర్స్ డిప్లొమా పరీక్షలో తప్పినవారు మూడేండ్ల డిగ్రీ కోర్సు ప్రథమ సంవత్సర తరగతిలో చేరుటకు అర్హులు.

హైదరాబాద్, జూలై 15

రాష్ట్రాన్నాయిలో విద్యా, వృత్తి విషయాలపై మార్గదర్శకమైన సలహాలు ఇచ్చే సంస్థ ప్రస్తుతం హైదరాబాదులోని హిమాయత్ నగర్‌లో నెలకొల్పబడి పనిచేస్తున్నది. ఈ విషయాలకు సంబంధించిన సమస్యలుగల వారు ఆఫీసు పనిచేయు రోజులలో ఉదయం 11 నుండి సాయంత్రం 5 గంటలలోగా సదరు సంస్థలోని సిబ్బంది వద్దనుండి స్వయంగా గానీ, లేక పోస్టుద్వారా గానీ తగుసలహాలు పొంద వచ్చును.

రాయల్ హోటల్

నాంపల్లి రైల్వే స్టేషను ఎదురుగా

హైదరాబాద్-ద.

ఫోన్: 5282 వ్యవస్థాపన: 1929

ROYAL HOTEL

Opp: NamPally Railway-Station, Hyderabad.

బోర్డింగు మరియు లాడ్జింగు

లకు అత్యున్నత కేంద్రం

సమృద్ధిగా గాలివచ్చే సౌకర్యవంతమైన గదులు - రుచికరమైన శాకాహార, మాంసాహార భోజనం...

గమనిక: స్నానం మొదలైన ఏర్పాట్లు పగటికి అగడి లోనే ఉన్నవి.

(Khan & Sons)



ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నూత్న భవనాలు

రాష్ట్రపతిచే ప్రారంభోత్సవం

హైదరాబాద్, జూలై 16

రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ నేడు ఉదయం ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు నూత్న భవనాలకు ప్రారంభోత్సవం చేసారు.

ప్రారంభోత్సవ సభకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, రాష్ట్ర మంత్రులు, న్యాయ మూర్తులు, తదితర అధికార, అనధికార ప్రముఖులు హాజరైనారు

ఈ సందర్భంలో చేసిన తమ ప్రసంగంలో రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ భారతదేశం నెలకొల్పవున్న ప్రజాస్వామిక వ్యవస్థలో న్యాయ నిర్వహణ శాఖ స్వతంత్రంగా వ్యవహరించవలసిన ఆవశ్యకతను గురించి నొక్కి చెప్పారు.

న్యాయమూర్తులు పార్టీ రాజకీయాలకు, ప్రభుత్వ ప్రాబల్యానికి అతీతంగా ఉండాలని రాష్ట్రపతి అన్నారు.

భారత రాజ్యాంగంలో ప్రభుత్వాధికారాలకు అతీతంగా ఉంటూ స్వతంత్రంగా వ్యవహరించటానికి న్యాయశాఖకు హామీగా అవకాశం కల్పించబడినదని డాక్టర్ ప్రసాద్ అన్నారు నిజానికి, న్యాయవాదులకు ఇంచుమించు పూర్తిగా స్వతంత్రాధికారాలు ఇవ్వబడినవి మనదేశంలో నెలకొల్పుకున్న ప్రజాస్వామిక వ్యవస్థలో పరిపాలనను ఏకైక పార్టీ నిర్వహిస్తుంది పార్టీ అనగానే, దేశక్షేమం దృష్ట్యానేగాక, ఒకొక్కప్పుడు పార్టీ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని కూడా పరిపాలనను నిర్వహించటం సంభవం. అందుచేత న్యాయమూర్తులు పార్టీ రాజకీయాలకు, ప్రభుత్వ ప్రాబల్యానికి అతీతంగా వ్యవహరించటం ఎంతైనా అవసరం. ఈ కారణం వల్లనే న్యాయమూర్తుల నియామకం స్థానిక ప్రభుత్వాలచే గాక రాష్ట్రపతిచే జరగాలని నిర్దేశించబడినదని రాష్ట్రపతి మంత్రుల సలహా ప్రకారం నియామకాలు చేస్తారన్నది నిజమేకాని మంత్రులు వేరు, స్థానికపార్టీలు వేరుకదా?

పరిపాలనా జరగాలంటే, చక్కని పనికి సౌకర్యాలు ఎంతైనా అవసరమని రాష్ట్రపతి అన్నారు, అందరికీ సంతృప్తికరమైన విధంగా న్యాయమూర్తులు గురుతరమైన బాధ్యతలతో కూడుకొన్నట్టి తమ పనిని సక్రమంగా నిర్వహించగలగాలంటే, మంచిభవనాలు, పరికరాలు చాలా అవసరం. ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టుకు కావలసిన బిల్డింగులన్నీ నియమింపబడ్డారు కనుక, ఇంతకు పూర్వం పరిష్కరింపబడకుండా పేరుకుపోయిన కేసులన్నీ త్వరలో పరిష్కారం కాగలవని, న్యాయంకోసం కోర్టులకు వచ్చిన వారు ఇంటికి పోయేసరికి కేసులు పూర్తిగా ఖాళీ అయిపోయే పరిస్థితికి కావ్వవని విధంగా ఇక ముందు కేసుల పరిష్కారం త్వరిత గతిని జరగగలదని తాను ఆశిస్తున్నానని రాష్ట్రపతి అన్నారు.

న్యాయమూర్తులు నిష్పక్షపాతంగా న్యాయ పరిష్కారం చేయటం అన్నది న్యాయవాదులపై కూడా ఆధారపడి ఉంటుందని, ప్రతి కోర్టులోను సమర్థులైన న్యాయవాదులు ఉండటం అవసరమని, సమర్థవంతంగా, నిష్పాక్షికంగా న్యాయ నిర్వహణ జరిగేటట్టు చూడటంలో న్యాయ మూర్తులకు న్యాయ వాదుల సహాయం అవసరమని రాష్ట్రపతి అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టులో అట్టి సమర్థులైన న్యాయవాదులు 500 మంది ఉన్నందుకు రాష్ట్రపతి హర్షాన్ని వెలిబుచ్చారు.

ఇండియాలో న్యాయమూర్తులు నెలకొల్పిన ఉత్తమ సంప్రదాయాలను రాష్ట్రపతి ప్రశంసించారు. సామర్థ్యంలోను, ప్రాముఖ్యతను సంపాదించుకోవటంలోను భారత న్యాయవాదులు విదేశాలలోని న్యాయవాదులకు ఏ విధంగాను తీసిపోరని, మన న్యాయమూర్తుల తీర్పులు కూడా ఇతర దేశాల న్యాయమూర్తుల తీర్పులతో పోల్చతగినవిగా ఉంటాయని రాష్ట్రపతి అన్నారు. దేశం స్వతంత్రమైనది కనుక ఈ సత్సంప్రదాయాలను నిలబెట్టవలసిన బాధ్యత మనపై ఉన్నదని రాష్ట్రపతి అన్నారు.

అంతకుముందు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డిగారు రాష్ట్రపతికి స్వాగతమిస్తూ చేసిన ప్రసంగంలో నూత్న భవనాలకు మొత్తం 9 1/2 లక్షల రూపాయలు ఖర్చు కాగలదని అన్నారు. ఇప్పుడు భవనాల మొదటి అంతస్తు మాత్రమే పూర్తి చేయబడినది.

Printed and Published by Srimati Seeta Yudhvir at Vir Milap Press, Mukarram-Jahi Road, Hyderabad, Editor: K.S Subrahmanyam.

ఫైసల్ రాజు హత్య

లండన్, జూలై 16

ఇరాక్ రాజు ఫైసల్ హత్య చేయబడినట్టు బాగ్దాద్‌లోని తన రాయబార కార్యాలయం నుంచి కొన్నివార్తలు అందజేయబడ్డాయని ఇరాక్ విదేశాంగమంత్రిత్వశాఖ నేడు ప్రకటించినది. (ఫైసల్ రాజు వయస్సు 23 సంవత్సరాలు)

రాజభవనంలో ఉండగా తిరుగుబాటు దార్లకు చెందిన ఒక సైనిక అధికారి అతనిని కాల్చి చంపివేశాడట.

పరారీ అయినాడా!

పారిస్, జూలై 16

బ్రాసా విమానాశ్రయంలో (ఇరాక్) దిగవచ్చిన వదంతుల ప్రకారం ఫైసల్ రాజు ఇరాక్ నుంచి తప్పించుకొని పారిపోయినట్టు తెలుస్తున్నదని బ్రాసా నుంచి ఒక అమెరికన్ విమానంలో నిన్నటిదినం ఇక్కడికివచ్చిన ఒక ప్రయాణికుడు అన్నాడు.

ప్రయాణికుని పేరు మారిస్ డి. రమ్, పెట్రోలియం కంపెనీలో ఉద్యోగి. బ్రాసా విమానాశ్రయం తిరుగుబాటు దళాల అధీనంలో ఉన్నదని, తను ఎక్కివచ్చిన విమానం 15 గంటలపాటు అక్కడ నిలిపివేయబడినదని అతడు అన్నాడు

గాయపడ్డట్టు మరొక వార్త....

అంకారా, జూలై 15

తిరుగుబాటు సమయంలో ఇరాక్ రాజు ఫైసల్ తుపాకి గుళ్ళు తగిలి గాయపడ్డారని విశ్వసనీయ వర్గాలవారు కొందరు నిన్న రాత్రి ఇక్కడ అన్నారు.

యువరాజు అబ్దుల్ ఇల్లా చనిపోయిన మాట వాస్తవమే అని కూడా వారు అన్నారు. చనిపోవటానికిముందు తిరుగుబాటుదార్లు అనేక మందిని అతడు చంపివేశాడట.

తిరుగుబాటుదార్లు చంపివేసిన ఇతరుల్లో మాజీప్రధాని ఫాధిల్ జమాలీ (ఐక్యరాజ్య సమితిలో ఇరాక్ ప్రతినిధి) ప్రధాని మారీఅల్ సయ్యద్‌కు మారుడు సాధా సయ్యద్ మొదలైనవారు కూడ ఉన్నారని పైన పేర్కొనబడినది అన్నారు.

టర్కీ అధికారులకు అందిన సమాచారం ప్రకారం గాయపడిన ఫైసల్ రాజు అరెస్టు చేయబడి నిర్బంధంలో ఉన్నట్టు తెలుస్తున్నది. ప్రధాని నూరీఅల్ సయ్యద్‌ను ఒక బంధువుల ఇంట్లో దాగి ఉండగానే నేడు చంపివేశారు.

గెడ్డం గీసుకొంటున్నాడట

పై వార్త ప్రకారం తిరుగుబాటు దార్లు రాజభవనాన్ని ముట్టడించిన సమయంలో ఫైసల్ రాజు తన గదిలో కూర్చుని ఇస్తాన్‌బూల్ వెళ్ళటానికి సన్నాహకంగా గెడ్డం గీసుకొంటున్నాడట. (బాగ్దాద్ కూటమిలోని ముస్లిమ్ రాజ్యాలసమావేశంలో పాల్గొనటానికి గాను ఫైసల్ రాజు ఆరోజున ఇస్తాంబూల్ వెళ్లవలసి ఉన్నది).

ఫైసల్ రాజు రాకపోవటంతో సమావేశ స్థలం అంకారా నగరానికి మార్చబడి మిగిలిన ముస్లిమ్ రాజ్యాల అధినేతలు (టర్కీ, ఇరాన్, పాకిస్తాన్) గత రెండు రోజులుగా ఇక్కడచర్చలు జరుపుతున్నారు

యువరాజు అబ్దుల్ ఇల్లాను రెండుసార్లు తుపాకితో కాల్చారట. కాని ఒక తిరుగుబాటుదారు చేతుల్లోంచి తుపాకిని లాక్కొని చివరి వరకు అతడు యుద్ధం సాగించినట్టు తర్వాత అందిన వివరాలవల్ల తెలుస్తున్నది నిలువెల్లా తుపాకి గుళ్ళు తగిలి యువరాజు చనిపోయాడు. తిరుగుబాటుదార్లు అతని శవాన్ని బాగ్దాద్ వీధుల గుండా ఈడ్చుకొనివెళ్లి తర్వాత తగుల బెట్టేశారు.

బొంబాయి, జూలై 15

సెంట్రల్ రైల్వే ఈశాన్య మెయిన్ లైన్‌పై రైళ్ల రాకపోకలు తిరిగి ప్రారంభమైనట్టు నేడు ప్రకటించబడింది.

సభలో దళ్ళు కట్టినందుకు నెహ్రూ ఆక్షేపణ

అలహాబాద్, జూలై 15

తాను ప్రసంగించే బహిరంగ సభలలో దళ్ళుకట్టినందుకు ప్రధాని నెహ్రూ ఈ రోజున ఆక్షేపణ తెలిపారు.

ఇక్కడికి 14 మైళ్ళ దూరంలో ఉన్న కమలానగర్‌లో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తున్న ప్రధాని నెహ్రూ ప్రజల మధ్య బొంగులతో కట్టిన దళ చూచి ఇకముందు ఇలాటివి కట్టగూడదన్నారు. "నాకివన్నీ నచ్చవు ప్రత్యేకించి నా నియోజక వర్గంలో ప్రజలతో కలవడానికి వేదికపైకి వచ్చినప్పుడు ఇలాటివి నేను సహించను" అని అన్నారు

అంతకు ముందు బింబి గ్రామంలో ప్రధాని మరొక బహిరంగ సభలో ప్రసంగించటానికి వెళ్ళినప్పుడు ద్వారం లోనుంచి వెళ్ళటానికి బదులు దడిపై నుంచి దూకి వేదిక పైకి వెళ్ళారు.

ఢిల్లీకి నెహ్రూ ప్రయాణం

(1వ పేజీ తరువాయి)

అత్యంత ప్రమాదకరమైనదని శ్రీ నెహ్రూ ఈ వరకే ప్రకటించి ఉన్నారు (శ్రీ నెహ్రూ) ఇక్కడకు వచ్చిన వెంటనే, ఆయన అధ్యక్షతన కేంద్ర మంత్రి వర్గ అంతర్జాతీయ వ్యవహారాల ఉపసంఘ అత్యవసర సమావేశం జరుగుతుందని తెలుస్తున్నది. రేపు ఉదయం జరుగనున్న ఈ సమావేశంలో మధ్య ప్రాచ్య పరిస్థితిపై చర్చ జరుగుతుంది.

ఇది ఇలా ఉండగా, ఢిల్లీ రాయబార వర్గాలలో నేడు హడావుడి ఎక్కువైనది, బ్రిటన్ ప్రధాని శ్రీ మాక్మిలన్ నుంచి, కెనడా ప్రధాని డైఫన్‌బేకర్ నుంచి శ్రీ నెహ్రూకు రహస్య సందేశాలు వచ్చినవి. వీటిని అలహాబాద్ పంపిస్తారు.

ఢిల్లీలోని బ్రిటిష్ రాయబారి మాక్మిలన్ మాట్లాడ్డీ, యుగోస్లావియా రాయబారి విదేశాంగ శాఖ కార్యాలయానికి వెళ్ళి, విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ రత్తును కలుసుకొన్నారు. ఐక్య అరబ్ రిపబ్లిక్ రాయబారి, పోలండ్ రాయబారి విదేశాంగ శాఖ సెక్రటరీ-జనరల్ శ్రీ పిళ్ళేను కలుసుకొని వారితో రహస్య సంభాషణలు జరిపారు.

కేరళలో పర్యటించటానికి రైల్వేశాఖ వెళ్ళవలసిన రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణ మీనన్ తమ పర్యటనను రద్దు చేసుకొన్నారు.

లెబనాన్‌లో అమెరికన్ సేనలు ప్రవేశించటం పై ఇంతవరకు అధికార వర్గాల నుంచి ఎట్టి వ్యాఖ్య లేక పోయినప్పటికీ, ఇండియా ఈ చర్యపట్ల అసమ్మతిని ప్రకటించటం తథ్యమని తెలుస్తున్నది. మధ్యప్రాచ్య పరిస్థితి చాలా ప్రమాద భరితంగా ఉన్నదని ఇక్కడ అంతా భావిస్తున్నారు. అక్కడ ప్రస్తుతం క్షణక్షణం పెరుగుతున్న ఉద్రిక్తతను తగ్గించాలంటే అమెరికాచే సేనలను ఉపసంహరింప చేయడం విజ్ఞాన మార్గం లేదని కూడా ఇక్కడ అనుకుంటున్నారు;

నెహ్రూ హెచ్చరిక

(1వ పేజీ తరువాయి)

చేసిన మరొక ప్రసంగంలో "ఇరాక్‌లో ఏర్పడిన పరిణామాలు ఫలితాలు కేవలం ఒక్క మధ్య ప్రాచ్యంలోనే గాక మొత్తం ప్రపంచం అంతటిలో తీవ్రంగా ఉంటాయని అన్నారు మంచి ఉద్దేశంతోనే వారు సహాయానికి పూనుకోవచ్చు. కాని అందులో "తప్పుడు ద్వారాలు" తెరుచుకోవటం సంభవం కనుక అది ఎంతో వివాదంతో కూడిన వ్యవహారమని తెచ్చి పెట్టేఫలితాలలో వీళితం తప్పుమరేదీ ఉండదు."

ఆఫీసు మార్పు

హైదరాబాద్, జూలై 15

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ పరీక్షల కమిషనర్ కార్యాలయము కర్నూలు నుంచి హైదరాబాదుకు మార్చబడింది కింగ్ కోఠి రోడ్డు లోని నిజామ్ మహల్ లో 23-6-58 నుండి యీ కార్యాలయం పని చేస్తున్నది.

భూసంస్కరణలు

(1వ పేజీ తరువాయి)

టానికి 681 లక్షల ఎకరాల భూమి అవసరం కాగలదని సాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ వెల్లడించినది ప్రొఫెసర్ మహానాలోబిస్ ఆధ్వర్యంలో గరిష్ఠ భూకమతం 20 ఎకరాలుగా నిర్ణయించబడి, అంతకు మించి ఎక్కువ భూమి కల భూస్వాముల నుంచి మిగులు భూమి స్వాధీనం చేసుకొనబడితే, అవిధంగా లభించే భూమి విస్తీర్ణం 680 లక్షల ఎకరాలు. అంటే పైవిధంగా లభించే మిగులు భూమి ఇంటికి రెండేసి ఎకరాల భూమి వంతున పంచటానికి సరిపోతుందన్న మాట.

ఇతర ఆదాయాలమకూడా ఎందుకు పరిమితం చేయలేదన్న ప్రశ్నకు ఆయన ఇలా సమాధానమిచ్చారు:

"దేశం పారిశ్రామికంగా అభివృద్ధి చెందకపోతే ప్రజల జీవన ప్రమాణాలు అభివృద్ధి స్థాయి చేరుకొనలేవన్న విషయం సుస్పష్టం. పారిశ్రామిక విస్తరణ, ప్రజలు ఆదా చేసుకొని పెట్టుబడి పెట్టగల స్థితిపై ఆధారపడి ఉంటుంది దేశం మొత్తంమీద లక్ష్యమయే వ్యవసాయ ఆదాయంతో పాటు పెట్టుబడి మొత్తం కూడా పెరుగుతుంది, దేశ సౌభాగ్యానికి, పారిశ్రామిక విస్తరణకూ వ్యవసాయమే మూలాధారం."

పరిమిత కమతంలో అత్యధిక ఉత్పత్తి సాధించటానికి కర్షకులు కంకణం కట్టుకొన్నప్పుడే వ్యవసాయోత్పత్తి వ్యవసాయ నైపుణ్యం కూడా వృద్ధి చెందగలవని ప్రభుత్వం భావించినదని అని కూడా శ్రీ కళా వెంకటరావు అన్నారు. ఆదాయం పన్ను, ఆధికాదాయం పన్ను, మరణసుంకం, సంపదపన్ను ఖర్చు పన్ను, తదితర పన్నుల ద్వారా వ్యవసాయేతర రంగాలలో కూడా ఆదాయం పరిమితం చేయబడుతున్నదని ఆయన అన్నారు.

సంస్కరణల ఫలితంగా, స్వంత భూములను స్వయంగా సేద్యం చేసుకొనే పటిష్టమైన కర్షక వర్గం ఏర్పడి అత్యధిక వ్యవసాయోత్పత్తి సాధించబడగలదని ఆయన అన్నారు.

మీటర్ గేజ్ లైన్‌పై నేరుగా రైళ్ళ రాక పోకలు

హైదరాబాద్, జూలై 16

సెంట్రల్ రైల్వేలో నికిందరాబాద్ డివిజన్ మీటర్ గేజ్ సెక్షన్ లోని పూర్ణా-కనహార్ గాంవ్ శాఖపై నేరుగా రైళ్ళ రాక పోకలు తిరిగి నిన్నటి నుంచిప్రారంభమైనట్టు నేడు ప్రకటించబడింది.

అయితే రైళ్ళు తక్కువ వేగంతో నడుస్తాయి.

వివరితమైన వర్షాల వల్ల ఈ లైన్‌లో వది చోట్లలో కట్ట కొట్టుకొనిపోయినందున జూలై 7వ తేదీ నుంచి రైళ్ళు నేరుగా రాక పోకలు సాగించటం లేదు.

ఇప్పుడు కట్ట మరమ్మతుచేయబడింది,

కేశవపురంలో హరిజన దేవాలయప్రవేశం

కాకినాడ, జూలై 18

ఈ రోజున ఉదయంకేశవపురంలోని శ్రీ శ్రీకేశవస్వామి వారి ఆలయంలో హరిజన దేవాలయ ప్రవేశం, సమిష్టి ప్రార్థనలు జరిగినవి ముందుగా అస్పృశ్యతా నివారణ ప్రచారకులు శ్రీ ఎస్ వి. రత్నం, శ్రీ ఆర్. విరత్నంలు 8,9,11,12 తేదీలలో కేశవపురం, కాళ్ళచేలు, శీతారాం పురం, కోరంగి గ్రామములలో ప్రచారం గావించి 18వ తేదీన కేశవపురంలో జరిగే సమిష్టి ప్రార్థనల సందర్భంలో పాల్గొనవలసిందిగా ఆయా గ్రామస్తులందరికి తెలియపరిచారు

పశ్చిమ బెంగాల్ ఋణం

బొంబాయి, జూలై 16

పశ్చిమ బెంగాల్ 425 శాతం అభివృద్ధి ఋణం పూర్తిగా చెల్లించబడినందువల్ల విరాళాల సేకరణ ఆపివేయబడినదని రిజర్వుబ్యాంకు నేడు ప్రకటించినది:

న్యూఢిల్లీ కేంద్రంలో శక్తివంతమైన కొత్త ట్రాన్స్‌మిటర్

డాక్టర్ కేస్కర్ వెల్లడి

హైదరాబాదు, జూలై 16

దేశంలో రేడియో ప్రసారాలను అభివృద్ధి పరచటానికి ఢిల్లీలో అతిశక్తివంతమైన ట్రాన్స్‌మిటర్ యంత్రాన్ని నెలకొల్పటానికి ప్రభుత్వం నిశ్చయించినదని కేంద్ర సమాచారశాఖ మంత్రి డాక్టర్ బి. వి. కేస్కర్ నేడిక్కడి ప్రకటించారు.

ఆలిండియా రేడియో హైదరాబాద్ కేంద్రంలో కొత్త ట్రాన్స్‌మిటర్ యంత్ర ప్రారంభోత్సవ సందర్భంలో ప్రసంగిస్తూ డాక్టర్ కేస్కర్ పై విధంగా ప్రకటించారు.

ఢిల్లీలో అతిశక్తివంతమైన ట్రాన్స్‌మిటర్ యంత్రాన్ని మరికొన్ని అనువైన కేంద్రాలలో కొత్త ట్రాన్స్‌మిటర్లను ఏర్పాటు చేయటానికి ప్రభుత్వం నిశ్చయించినదని అయన వెల్లడించారు.

దేశమంతటా సాంస్కృతిక సంబంధాలు నెలకొల్పడంలో రేడియో ప్రముఖ పాత్ర వహిస్తున్నదని ఆయన అన్నారు పూర్వం మహారాజులు జమీందార్లు పోషించిన లలిత కళలను ఇప్పుడు ఆలిండియా రేడియో పోషిస్తున్నదన్నారు, పంచవర్ష ప్రణాళికలో రేడియో ప్రసారానికి సంబంధించిన పథకాలు విజయవంతంగా అమలు జరిగాయనీ, గమనార్హమైన కృషి జరిగిందనీ అన్నారు. హైదరాబాదులో నెలకొల్పబడిన ట్రాన్స్‌మిటర్ వంటివే ఇతర కేంద్రాలలో కూడా నెలకొల్పటానికి ప్రయత్నాలు జరుగుతున్నవనీ, లక్నోలో ఒక ట్రాన్స్‌మిటర్ ఇదివరకే నెలకొల్పబడినదనీ భోపాల్‌లో కొత్త యంత్రం ఏర్పాటు చేయటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనీ ఆయన అన్నారు హైదరాబాద్ కేంద్రంలో నెలకొల్పబడిన ట్రాన్స్‌మిటర్‌తో సహా అటువంటి అయిదు యంత్రాలు కొలంబో పథకం కింద ఆస్ట్రేలియా నుంచే కానుకగా లభించాయని ఆయన అన్నారు. ఈ సహాయం చేసినందుకు ఆస్ట్రేలియా ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞత తెలిపారు

ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడటంతో వెనుకటి పథకాలు మార్చబడి, అతి విశాలమైన ఈ రాష్ట్రానికి అనువుగా కొత్త ట్రాన్స్‌మిటర్ యంత్రం నెలకొల్పడం జరిగినదనీ, ఆస్ట్రేలియా ప్రభుత్వ ఉదారత వల్లనూ, మన ఇంజనీరింగ్ శాఖ నైపుణ్యం వల్లనూ కొత్త యంత్రం నెలకొల్పడం త్వరగా పూర్తయినదనీ ఆయన అన్నారు. హైదరాబాద్ కేంద్ర స్టూడియోలు, కార్యాలయాలు శాశ్వతంగా నిర్మించే విషయమై పథకాలు తయారౌతున్నాయనీ, కొత్త స్టుడియోల నిర్మాణం పూర్తి కావడమే గాక అవి ఉపయోగించబడడం కూడా జరుగుతున్నదని ఆయన అన్నారు

లెబనాన్‌లో అమెరికన్ సేనలు

(1వ పేజీ తరువాయి)

బైరూట్, లెబనాన్ మధ్య సముద్ర భాగాన్ని(100 మైళ్ళు) ఆక్రమించి కాపలా కాస్తుంటట

గత వారం రోజులుగా సుడాన్ అఖాతం-క్రీటీ-వద్ద లంగర్ వేయబడి ఉన్న ఫ్రెంచి నౌకా దళంలో ఒక గుంపు వేకువజామే ఒక అజ్ఞాత తీరానికి పైలైట్లు వెళ్ళినది. మంబాసా నుంచి బ్రిటిష్ దళంకు తోడ వచ్చి ఉన్న మరి రెండు బ్రిటిష్ విమానవాహక నౌకలు ప్రయాణాన్ని నిలిపివేసి ముందు ఆజ్ఞలకై ఎదురుచూస్తున్నవి

రాయల్ ఎయిర్ ఫోర్స్ హెలికాప్టర్ దళాలకి, వెస్ట్లీ ట్రాన్స్‌పోర్టు ఎయిర్ క్రాఫ్ట్ దళాలకి చెందిన అనేక బ్రిటిష్ విమానాలు విన్న రాత్రే నికోసియా చేరుకొని ప్రస్తుతం అక్కడ నిలిచి ఉన్నాయి.

కువాయిత్‌లోని పెట్రోల్ స్థావరాలకు ప్రమాదం ఏర్పడకుండా ముందు జాగ్రత్తకై ఈ సన్నాహాలు జరుగుతున్నాయని బ్రిటిష్ రక్షణ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఒకరు నేడు లండన్‌లో అన్నారు.

శిక్షణ ఇవ్వబడును

ఎస్. ఎస్. ఎల్. సి లేక పాస్, ఎస్. సి, పాస్ (లేక) ఫెయిల్ విద్యార్థి, విద్యార్థినులకు

అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్లకు పోస్టల్ అండ్ రైల్వే టెలిగ్రాఫిస్టులకు, సిగ్నలర్లకు. వైర్‌లెస్ ఆపరేటర్లకు, టెలిఫోన్ ఆపరేటర్లకు పని చేయుటకు శిక్షణ ఇవ్వబడును, ట్యుటోరియల్ కాలేజి.

వివరములకు 13 నయా పైసలు పంపవలెను

ప్రిన్సిపాల్

ఆంధ్రా టెలిగ్రాఫ్ అండ్ వైర్‌లెస్ ట్యుటోరియల్ కాలేజి, పొత్తూరు వారి తోట, గుంటూరు-1.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్

(1850. వ సంవత్సరపు XIKవ హైదరాబాద్ స్టేట్ బ్యాంక్ చట్టం క్రింద భారతదేశంలో స్థాపించబడింది. 1953 స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ చట్టంక్రింద పేరు మార్చబడి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను పెట్టుబడి విడిచి చేయబడినది)

అనుమతి పొందిన మూలధనం: రు. 1,00,00,000

జారీచేయబడిన, చెల్లించబడిన మూలధనం: రు. 50,00,000

ఆంధ్రప్రదేశ్, బొంబాయి, మద్రాసు, మైసూరు రాష్ట్రాలలో వ్యాపించివున్న 51 శాఖాలయాల ద్వారా పూర్తి బ్యాంకింగు వ్యాపారము జరుపబడును.

ప్రధాన కార్యాలయం: హైదరాబాద్ (ఆంధ్రప్రదేశ్)

రు. 100/-, రు 500/-, రు 1000/- మరియు రు. 5000/- (ఇష్యూ ప్రైస్ రు. 100/-కు రు 9150) విలువలో కొనుక్కోగల మా మూడు సంవత్సరాల క్యాష్ సర్టిఫికేట్లు సంవత్సరానికి అర్థం 3 1/2% ఇవ్వడమే గాకుండా, భద్రంగా ఉండే లాభదాయకమైన పెట్టుబడి కాగలవు.

మా ఫిక్స్ డిపాజిట్ ప్లాన్లు, ఒక ప్రత్యేక పద్ధతిలో పొదుపు చేయడానికి వీలు కలిగిస్తాయి. వీటిలో మీరు ప్రతి నెల రు. 5/- లేక ఆపైన కనిష్ఠ సౌకర్యం గుడిక మొత్తాలు నిల్వచేసుకోవచ్చును.

అన్ని రకాల విదేశీ మారక వ్యాపారాలు స్వీకరించబడును.

ఇతర కార్యకలాపాలు. డిపాజిట్లపై ఈ మధ్య ఎక్కువ చేయబడిన రేట్లు వివరాలను బ్యాంకు యొక్క ఏ కార్యాలయం నుండయినా పొందవచ్చును.

రేపు మధ్యాహ్నం 2-45 లకు బ్రహ్మాండమైన విడుదల!

ప్రతి కుటుంబానికి చక్కని సందేశాన్నందించే సాంఘిక చిత్రం....

ఎమ్. ఏ. వి. పిక్చర్స్ వారి

ముందడుగు

జగ్గయ్య, జానకి, ఆర్. నాగేశ్వరరావు, గిరిజ, హేమలత, వై. వి. రావు

దర్శకత్వం కృష్ణారావు

సంగీతం మహాదేవన్

సాగర్ హైదరాబాద్

అలంకార్ సికిందరాబాద్

ఆటలు: సమయాలు 2-45, 6-15, 9-30

— రాజశ్రీ రిలీజ్ —

—CIMA—